


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 23 ఏప్రిల్ 2025 : పేజీలు 8


## అధినేత బాబు హెచ్చరికలతో

# తమ్ముళ్ల సఖ్యత?




అధినేత బాబు హెచ్చరికలతో జిల్లా నేతల్లో స్పష్టమైన మార్పు

విభేదాలు లేవని చాటుకునే యత్నం

చొరవ చూపుతున్న పోలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు)

మొదలైన పలకరింపులు.. పరామర్శలు..

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

అధినేత అదేశాలు పాటించారో లేక మహానాడు దృష్ట్యా అధిష్టానం ముందు పలుచన అవుతామనో జిల్లా తెలుగుదేశం నేతల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. నిన్నటి వరకు ఉప్పు-నిప్పులా ఉన్న తమ్ముళ్ల ఐక్యతారాగం వినిపిస్తున్నారు. తమ మధ్య ఎటువంటి విభేదాలు లేవని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు) నే కాస్త చొరవచూపినట్లు తెలుస్తోంది. జిల్లా నేతల మధ్య పలకరింపులు.. పరామర్శలు కనిపిస్తున్నాయి. కమలాపురం నియోజక వర్గ సీనియర్ నేత, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డిని పరామర్శించడం, పులివెందుల ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిని వెంటపెట్టుకుని సీఎం, మంత్రుల వద్దకు వెళ్ళడం వంటివి కొన్ని ఉదాహరణలుగా చెప్పవచ్చు. కాగా ఊరంతా ఒకదారైతే ఉలిపికట్టెదొక దారి అన్నట్లు పులివెందుల టీడీపీ నేతల్లో విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నియోజక వర్గ నేతలు ఆధిపత్యం కోసం అర్రులు చాస్తున్నారు. ఏకంగా మంత్రుల ఎదుటే దాడులకు తెగబడుతున్నారు. అధినేత చంద్రబాబు ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోనట్లు కనిపిస్తోంది.

.. 2పేజీలో

### పులివెందుల నేతలది మరోదారి..

ఊరంతా ఒకదారైతే ఉలిపికట్టెదొక దారి అన్నట్లు పులివెందుల టీడీపీ నేతల్లో విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అధినేత సూచనలు, ఆదేశాలను వారేమాత్రం చెవికెక్కించుకోవడం లేదు. ఆధిపత్యపోరుకు అర్రులు చాస్తూనే ఉన్నారు. ఇసుక, మట్టి, మైనింగ్ వ్యవహారాల్లో, రేషన్ డీలర్ షిప్‌లకోసం రోడ్డెక్కుతున్నారు. ఏకంగా జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత సమక్షంలోనే కొట్టుకునే స్థాయికి పోయారు. ఈ విషయంపై అధినేత చంద్రబాబు సీరియస్‌గా స్పందించారు. పార్టీ పరువును రోడ్డునపడేస్తే క్రమశిక్షణా చర్యలు తీప్పవని హెచ్చరించారు.

### బిల్టప్ సర్కిల్ హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

..వార్త 4 పేజీలో

### చంద్రబాబు హయాంలో షాదీఖానా

..వార్త 8 పేజీలో

### ఫ్యాక్టరీల యాజమాన్యం రాజకీయం చేయొద్దు : భూపేష్ రెడ్డి

..వార్త 4 పేజీలో

## దళితులకు న్యాయం జరగాలి!

జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీప్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



వార్త 2పేజీలో

## 10 మంది ఎస్ఐల బదిలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన రాయలసీమ ఈజీ

కడప క్రైం - మేజర్‌న్యూస్:

కడప జిల్లాలో పది మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ రాయలసీమ ఐజీ కోయ ప్రవీణ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో కడప ట్రాఫిక్ ఎస్ఐ ప్రతాప్ రెడ్డిని 1 టౌన్ ఎస్ఐగా బదిలీ చేయగా, రిమ్స్ ఎస్ఐ జయరాములును ట్రాఫిక్ ఎస్ఐగా, సైబర్ క్రైమ్ ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డిని కలమల్ల ఎస్ఐగా నియమించారు. కాశీనాయన ఎస్ఐ హనుమంతును ప్రొద్దుటూరు 3 టౌన్ ఎస్ఐగా బదిలీ చేసి అక్కడ పనిచేస్తున్న యోగేంద్రను కాశీనాయన ఎస్ఐగా నియమించారు. అదేవిధంగా బి.కోడూరు ఎస్ఐ రాజును ప్రొద్దుటూరు రూరల్ ఎస్ఐగా బదిలీ చేస్తూ ఇక్కడ పనిచేస్తున్న వెంకట సురేష్‌ను బి కోడూరు ఎస్ఐగా బదిలీ

...మిగతా 2పేజీలో

## పట్టు జారితే ప్రాణాలు గాల్లో

వేంపల్లె మేజర్‌న్యూస్:

స్థానిక కడప రోడ్డులో పోలీస్ స్టేషన్ ముందు ఒక ఆటో ఏకంగా 20 మందిని కూలీలను తీసుకెళ్తుంది. ఏదైనా అదుపు తప్పితే వారి ప్రాణాలు గాల్లో కలిసి పోవాల్సిందే. ప్రతిరోజు ఆటోలు ఉదయం 7 గంటలకు నుండి 8:30 వరకు గ్రామీణ ప్రాంతాలకు కూలీలను ఆటోలలో తీసుకెళ్తుంటారు. పోలీసులు చూస్తూ కూడా పట్టించుకోవడం లేదు. ఆటోలను ఆపి కౌన్సిలింగ్ ఇవ్వాల్సింది ఫోన్ ఇచ్చి పట్టి పట్టనట్టుగా వ్యవరిస్తున్నారు. దీంతో ఆటోలు ఇష్టానుసారంగా అధికలోడుతో ప్రయాణికులను తీసుకెళ్లి ప్రమాద బారిన పడుతున్నారు.



# వేంపల్లి మండల అభివృద్ధికి కృషి చేయండి

### జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లి మండల అభివృద్ధి పైన దృష్టి సారించాలని జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవిని సింహాద్రిపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలాపేక్షలపై ఇరువురు చర్చించుకున్నారు. వేంపల్లి మండలంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని బీటెక్ రవిని కోరారు. పట్టణంలో ముఖ్యంగా తాగునీటి సమస్య అధికంగా ఉందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ముచ్చుకోన ప్రాంతంలో సాగునీటి సమస్య అధికంగా ఉందని తెలిపారు. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని తోలుకుంటున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి స్థానిక సమస్యలపై అధికారులు దృష్టిని కేంద్రీకరించేలా చూడాలని బీటెక్ రవి ని కోరారు. వేంపల్లి లో గత ప్రభుత్వంలో నిలిచి పోయిన పనులను ప్రారంభించాలని కోరారు. అందుకు స్పందించిన బీటెక్ రవి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అనంతరం వేంపల్లి మండలం లోని ప్రస్తుత రాజకీయాలపై ఇరువురు నేతలు చర్చించారు.

# వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భేటీ



**కడప - మేజర్‌న్యూస్ :** తాడేపల్లి కేంద్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్.జగన్మోహన్ రెడ్డిని మంగళవారం మాజీ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష , కడప ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి, కడప నగర సౌత్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి కలిశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇతర అంశాలపై పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. పలు అంశాలపై చర్చించారు. కడపలో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలను ఈ సందర్భంగా అధినేత సూచించారు.

# 10 మంది ఎస్ఐల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఒంటిమిట్ట ఎస్ఐ శివప్రసాద్ ను బ్రహ్మంగారి మఠం ఎస్ఐగా బదిలీ చేసి ఇక్కడ పనిచేస్తున్న చంద్రశేఖర్ ను చక్రాయపేట ఎస్ఐగా బదిలీ చేశారు. చక్రాయపేటలో పనిచేస్తున్న బి వి కృష్ణయ్యను డీసిఆర్ బీ ఎస్ఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది.

# పాఠశాల అడ్మిషన్ల కోసం స్పెషల్ డ్రైవ్




**వల్లూరు,మేజర్‌న్యూస్:** మండల పరిధిలో వల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల కోసం మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, మండల విద్యాశాఖ అధికారులు లీలమ్మ విజయ రెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం జరిగింది, ఐదేళ్లు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది వల్లూరు ఉన్నత పాఠశాలలో ఉన్న 3,4వ తరగతి విద్యార్థులను (52) మందిని మోడల్ ప్రైమరీ పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఏపీసి నిత్యానంద రాజులు ఏఎల్ఎస్‌సిఓ విశ్వనాథ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# అధినేత బాబు హెచ్చరికలతో.. తమ్ముళ్ళలో సఖ్యత?

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలమైన క్యాడర్‌తో మంచి ఓటుబ్యాంకు కలిగి ఉంది. జిల్లా ప్రజలు టీడీపీని గట్టిగా విశ్వసిస్తున్నారు అనేందుకు నిన్నటి ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఎన్నడూలేని విధంగా ఉమ్మడి కడప జిల్లాలో కూటమికి ఏడు స్థానాలు కట్టబెట్టారు. అయితే ఆ పార్టీ నేతల్లో కొంత అనైక్యత కనిపించేంది. ఎన్నికల ముందు నుంచే టిక్కెట్ల కుమ్మలాటలు జోరుగా సాగాయి. ఒకరి నియోజక వర్గంలో ఒకరు వేలుపెట్టి కెళికి వివాదాలు సృష్టించుకున్నారు. పార్టీని నమ్ముకుని ప్రజల్లో ఉన్న బలమైన నేతలకు టిక్కెట్లు రాకుండా కొంత మంది నేతలు అడ్డుకున్నారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దీంతో జిల్లా నేతలు రెండు వర్గాలుగా విడిపోయారు. అధిష్టానం వద్ద ఉన్న పలుకుబడితో ఒక నేత ఒక వర్గానికి నాయకత్వం వహించగా, మరో నలుగురు సీనియర్ నేతలు ఒరో వర్గంగా కొనసాగారు. అయితే అధినేత ఇరువురికి సమప్రాధాన్యత ఇచ్చి సంతృప్తి పరిచారు. ఎన్నికలు ముగిశాయి. ఊహించని ఫలితాలు వెలువడ్డాయి. కానీ జిల్లా నేతల్లో వర్గాలు మాత్రం సమసిపోలేదు. అధిపత్యపోరు మొదలైంది. ఒకరి నియోజక వర్గంలో మరొకరు తొంగిచూడటం మొదలైంది. ఇసుక, మధ్యం, మట్టి, మైనింగ్ వ్యవహారాల పరంగా విభేదాలు మొదలయ్యాయి. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. ప్రధానంగా కడప, కమలాపురం నియోజక వర్గాల మధ్య ఈ వివాదం తారాస్థాయికి చేరింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ సైతం జోక్యం చేసుకుని సర్ధిచెప్పారు. దీంతో అధిపత్యపోరు బహిరంగం కాకపోయినా అంతర్గతంగా మాత్రం సాగుతూనే ఉంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్సీ, ఆపార్టీ సీనియర్ నేతల మధ్య స్పష్టమైన విభజన రేఖ కనిపిస్తోంది. ఈ క్రమంలో కడప కేంద్రంగా మహానాడు నిర్వహించాలని అధినేత, సీఎం చంద్రబాబు సంకల్పించారు. దీనిపై పార్టీ పోలిట్‌బ్యూరోలో ఏకవాక్య తీర్మానంతో కడపను ఎంపిక చేశారు. దీంతో జిల్లా నేతలపై బాధ్యత పెరిగింది. ప్రధానంగా అధినేత నమ్మకాన్ని కాపాడుకునేందుకు పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు) తీవ్రంగా శ్రమిస్తున్నారు. మహానాడు వేదిక మొదలు ఏర్పాట్ల వరకు దగ్గరుండి చూసుకుంటున్నారు. అయితే జిల్లా నేతల మధ్య కొనసాగుతున్న ఆధిపత్యపోరు కారణంగా మహానాడు వేదిక ప్రాంగణ స్థల ఎంపిక కూడా వివాదమైంది. స్థల పరిశీలన కోసం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఎదుట కూడా రెండు వర్గాల విభేదాలు స్పష్టంగా బయటపడ్డాయి. తాము సూచించిందే ఖరారు చేయాలని రెండు వర్గాల నేతలు పట్టుపట్టారు. దీంతో పల్లా నేరుగా జిల్లా నేతల తీరును అధినేత బాబుకు ఫిర్యాదు చేశారు. ఇలా అయితే మహానాడు కష్టమని పల్లా తేల్చేశారు. ఈ క్రమంలో ఈనెల 11న జిల్లా పర్యటనకు వచ్చిన అధినేత చంద్రబాబు జిల్లా నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికి బాగా బ్రైన్‌వాష్ చేశారు. మహానాడు వేదిక స్థలం అంశం అధిష్టానం పరిధిలో ఉందని, టెక్నికల్ టీం పరిశీలన తరువాతే ఖరారు చేస్తామని తెలిపారు. దీనిపై ఎవరైనా పంతానికి పోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు అందరూ కలిసికట్టుగా పని చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎవరి నియోజక వర్గం పరిధిలో వారు పనిచేసుకోవాలని, అలా కాకుండా పక్క నియోజక వర్గాల్లో వేలు పెట్టి విభేదాలు సృష్టించుకోవద్దని సూచించారు. ఎవరు ఎక్కడ ఎం చేస్తున్నారో తన వద్ద నివేదిక ఉందని, ఇప్పటికైనా కలిసికట్టుగా పని చేయాలని స్పష్టం చేశారు.

**ఫలించిన అధినేత బ్రైన్‌వాష్..**

అధినేత చంద్రబాబు చేసిన బ్రైన్‌వాష్ జిల్లా నేతలకు బాగా పని చేసినట్లు కనిపిస్తోంది. బాబు జిల్లా పర్యటన తరువాత నేతల తీరులో మార్పు కనిపిస్తోంది. తామంతా కలిసికట్టుగానే ఉన్నామని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న కమలాపురం టీడీపీ సీనియర్ నేత ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిని హైదరాబాద్‌లో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు), రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డిలు కలిసి పరామర్శించారు. అదేవిధంగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డితో కలిసి శ్రీనివాసరెడ్డి సీఎం క్యాంప్ ఆఫీసుకు వెళ్లడం, సీఎం చంద్రబాబు, ఇతర మంత్రులతో భేటీ కావడం జరిగింది. మరో ఎమ్మెల్యేతోను వాసు నేరుగా మాట్లాడి ఆయా నియోజక వర్గ సమస్యలపై చర్చించినట్లు సమాచారం. అవసరమైతే అధినేత దృష్టికి తీసుకెళ్దాం అంటూ భరోసా ఇచ్చినట్లు సమాచారం. దీంతో జిల్లా టీడీపీలో చర్చ మొదలైంది. రెండు వర్గాలుగా ఉన్న నేతలు తాము కలిసే ఉన్నామనే సంకేతాలు ఇస్తున్నారు. ఇది శుభపరిణామమే. దీనికి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) చూపిన చొరవ అభినందనీయం. అయితే అధినేత సూచనలతోనో, లేక మహానాడు గండం గట్టెక్కిందుకో కాకుండా విభేదాలు వీడి కలిసికట్టుగా పని చేస్తే జిల్లా అభివృద్ధికి దోహదపడుతుంది. ఆదిశగా జిల్లా టీడీపీ నేతలు కృషి చేయాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారు.

**పులివెందుల నేతలది మరోదారి..**

ఊరంతా ఒకదారైతే ఉలిపికట్టెదొక దారి అన్నట్లు పులివెందుల టీడీపీ నేతల్లో విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అధినేత సూచనలు, ఆదేశాలను వారేమాత్రం చెవికెక్కించుకోవడం లేదు. ఆధిపత్యపోరుకు అర్రులు చాస్తూనే ఉన్నారు. ఇసుక, మట్టి, మైనింగ్ వ్యవహారాల్లో, రేషన్ డీలర్ షిప్‌లకోసం రోడ్డెక్కుతున్నారు. ఏకంగా జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత సమక్షంలోనే కొట్టుకునే స్థాయికి పోయారు.

ఈ విషయంపై అధినేత చంద్రబాబు సీరియస్‌గా స్పందించారు. పార్టీ పరువును రోడ్డునపడేస్తే క్రమశిక్షణా చర్యలు తీప్పవని హెచ్చరించారు. ఎవరి హద్దులు ఏమిటో స్పష్టం చేశారు. కానీ నేతల్లో మార్పు కనిపించడం లేదు. తాజాగా వేముల మండలంలో మట్టి తొలకం విషయంలో రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. వాహనాలు అడ్డుకోవడం, కేసులు పెట్టుకోవడం వరకు వెళ్ళారు. ఈ విషయంపై అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్ళాయి. అధినేత ఆదేశాలు పాటిస్తూ జిల్లా నేతలు ఐక్యతారాగం పలుకుతుంటే పులివెందుల నేతలు మాత్రం ఐడోంట్‌కేర్ అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

# దళితులకు న్యాయం జరగాలి!

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలాని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ అశోక్ కుమార్, ఇంచార్జి డిఆర్వో వెంకటపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో నమోదైన కేసుల స్థితిని కూడా ఒకసారి తిరిగేయాలని జిల్లా కలెక్టర్ కమైటీ సభ్యులకు సూచించారు. సామాజిక రుగ్మతలను దూరం చేసి.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు అన్ని మండలాల్లోని ఆయా ప్రాంతాల్లోని ప్రజప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా అవగాహనా పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.

**సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి...**

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు.. బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గత సమావేశంలో సంబంధిత కేసుల యాక్షన్ టెకెన్ రిపోర్టును అంశాలను.. సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి చదివి వినిపించగా..ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కడప, జమ్మలమడుగు, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సంబందిత డివిజన్ల డిఎస్పీలు, ఎస్సి కార్పొరేషన్, కమిటీ సభ్యులైన సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల దీప్తి, స్ఫూర్తి పురందేశ్వరి

భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఘనంగా పురందేశ్వరి జన్మదిన వేడుకలు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలను స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వేంపల్లి లోని రాజీవ్ నగర్‌లో గల అమ్మ అనాధ ఆశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అన్నవితరణతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రుల అన్న నందమూరి తారక రామారావు గారి ముద్దుల తనయ, తన రాజకీయ చాణక్యం తో ఎన్నో పదవులు అధిరోహించి రాజకీయాలకే వన్నె తెచ్చిన నాయకురాలు పురందేశ్వరి అని అన్నారు పార్టీ లో చేరినప్పటి నుంచి అంత్యోదయే లక్ష్యం గా పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా పని చేసి గడిచిన ఎన్నికలో పార్టీ ని విజయతీరాలకు చేర్చిందని అన్నారు. ఈమె నేత్రుత్వంలో పార్టీ ని మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కంతూరి వెంకటేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగల చంద్ర, రవి శంకర్, ప్రసాద్, మహేష్ ,విష్ణు, వెంకటేష్ ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మరింత మౌళిక సదుపాయాలు కల్పించాలి




**మైదుకూరు, మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్.మైదుకూరును ఉదయం ప్రార్థన సమయంలో సందర్శించిన జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ వీరేంద్ర మరియు అసిస్టెంట్ మానిటరింగ్ ఆఫీసర్ విజయభాస్కర్. సందర్భంగా ఎఎంఓ అసిస్టెంట్ ఎఎంఓలు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కలిపించే సదుపాయాల గురించి, విద్య ఆవశ్యకతను, వేసవి సెలవులలో విద్యార్థులు చేయవలసిన కృత్యాల గురించి, పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జి రామ మోహన్, సీనియర్ ఉపాధ్యాయులు ఎల్. సూర్యనారాయణ రెడ్డి, యం.సురేంద్ర నాయక్ ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ ఎస్ ఆర్ కళాశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు

ప్రిన్సిపాల్ జి.వినోద్ కుమార్




**కమలాపురం మేజర్‌న్యూస్:** కమలాపురంలోని సిఎస్ఎస్ఆర్, ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ,పీజీ కళాశాల (స్వ)లో ఎన్ఎస్ఎస్, సైన్స్ విభాగాలు సంయుక్తంగా ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ హాజరయ్యారు. నేడు పర్యావరణానికి ప్లాస్టిక్ ప్రమాదకరంగా మారింది. కాబట్టి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, కాలుష్య రహితంగా చేయడంలో ప్రతి పౌరుడి బాధ్యతని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వినోద్ కుమార్ తెలియజేశారు. భవిష్యత్ తరాలు సస్యశ్యామలంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంటుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.లక్ష్మయ్య తెలిపారు. 1970 సంవత్సరంలో మొదటిసారిగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుకోవడం జరిగిందని నేడు 2025వ సంవత్సరం ప్రపంచ ధరిత్రి దినోత్సవం థీమ్ మన శక్తి మన గ్రహం అని జువాలజీ శాఖధిపతి జ్యోతిర్మయి ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ వినయ్, ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగ శిల్పా దేవి, శిరీష, వాణిజశాస్త్ర విభాగాధిపతి ఎం. ప్రవళిక, ఇతర శాఖల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నేడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రాక

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన , ఎన్నారైల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ నెల 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నట్లు ఇంచార్జి డీఆర్వో వెంకటపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న బుధవారం రాత్రి 6 గంటలకు తిరుపతి నుండి రోడ్డు మార్గాన మంత్రి బయలుదేరి రాత్రి 9 గంటలకు కడప ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌కు చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు. 24న గురువారం ఉదయం 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను సందర్శిస్తారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కలెక్టర్‌తో కలసి ఎంఎస్ఎంఈ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. తిరిగి మధ్యాహ్నం 1.30 గంటల నుండి 3 గంటల వరకు సెర్ప్ కార్యక్రమాలపై జరిగే సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కడప విమానాశ్రయం నుండి విశాఖపట్నం బయలుదేరి వెళ్తారని డిఆర్వో ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థినికి రూ10వేలు అఖిల భారత రెడ్డి సంఘం చేయూత..!

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లా మార్టూరు రాయల్ ఎడ్యుకేషనల్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న వేమని జోస్ని అనే విద్యార్థినికి అఖిలభారతం రెడ్డి సంఘం ఆర్థిక సహాయం చేసినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా మార్టూరు మండలానికి చెందిన అంజిరెడ్డి తన కుమార్తె కు స్కూల్ ఫీజు కట్టలేక పోవడంతో ఆయన వాట్సప్ గ్రూపులో తెలపడంతో అఖిలభారత రెడ్డి సంఘం స్పందించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారన్నారు. మార్టూరులోని రాయల్ పాఠశాల డైరెక్టర్ రవీంద్ర కు ఫోన్ ఫే ద్వారా అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి పంపారు. గ్రూప్లోని కొందరు సభ్యులను ద్వారా డబ్బులు సేకరించి, ఫీజుకు పదివేల రూపాయలు సాయం చేసినట్లు తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో దువ్వూరు మండలం చిన్న సింగన పల్లె చెందిన నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, పెద్దముడియం మండలం గుండ్లకుంట గ్రామానికి చెందిన పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి,విజయవాడ సిటీ, గొల్లపుడికి చెందిన నారు శివ నాగిరెడ్డి, మనేరాంపల్లె గ్రామానికి చెందిన కోటా ప్రసాద్ రెడ్డి, నేలటూరు గ్రామానికి చెందిన పొలిమేర అమర్నాథ్ రెడ్డి,మదిరేపల్లె గ్రామానికి చెందిన నారుపల్లె రామమోహన్ రెడ్డి, చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన ముడుమాల నరసింహారెడ్డి, చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన బొమ్మ లక్ష్మీ పుల్లారెడ్డి, జమ్మలమడుగు మండలం గోడుగునూరు గ్రామానికి చెందిన విజయ నరసింహారెడ్డిలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలోఉన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్థిక సాయం చేసిన రెడ్డి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

ఐసిడిఎస్ సిడిపిఓ సావిత్రమ్మ




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం కాన గూడూరు సెక్టార్ లోని కాన గూడూరు 1 అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ లెవెల్‌లో పోషణ పక్షోత్సవాల చివరి రోజు మంగళవారం కార్యక్రమంలో భాగంగా చాపాడు ప్రాజెక్టు సి.డి.పి.ఓ సావిత్రమ్మ మాట్లాడుతూ మొదటి 1000 రోజుల సంరక్షణ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ రెండు సంవత్సరాల వర కు, గర్భవతులకు బాలింతలకు పిల్లలకు నాణ్యమైన పోషకాహారంతో పాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు.మొదటి 1000 రోజులు గర్భవతికి, తల్లికి ,మరియు శిశువు యొక్క ఆరోగ్యము చాలా ముఖ్యము. తగిన పోషకాహారం ,ఆరోగ్య సంరక్షణ మరియు సరైన జాగ్రత్తలు అవసరము. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలి మరియు బిడ్డ ఆరు నెలల నిండే వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలి ఏ ఇతర పదార్థాలు కూడా ఇవ్వకూడదు ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలి ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గుడ్డు, పాలు క్రమం తప్పకుండా అందేలా చూసుకోవాలి, సమయానికి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఈ కార్యక్రమంలో కాన గూడూరు సెక్టార్ ఇన్చార్జ్ సూపర్వైజర్ సౌజన్య , జి.ఎం.ఎస్ .కె మాధవి, ఏ.ఎన్.ఎం ,ఆశా వర్కర్,గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు

## వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాబ్ ఫెస్ట్‌లో ఉద్యోగాలకు ఎంపిక




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** సాధారణ సాంప్రదాయ డిగ్రీ విద్యార్థులకు సైతం ఉద్యోగాలు కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన ఫలించేటట్టుంది. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాను ప్రకారం కడప జిల్లా ప్రభుత్వ కళాశాల లో జాబ్ ఫెస్ట్ నిర్వహించారు. ఇందులో మన వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 6 మంది ఎంపిక కావడం చాలా హర్షించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. కళాశాల నుండి ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్ నాయకత్వంలో ఎనిమిది మంది విద్యార్థులు హాజరవ్వగా అందులో ఆరు మంది విద్యార్థులు బి.ఏ చదివిన వినోద్, బీకాం చదివిన అయ్యేషా, బిజెడ్‌సి చదివిన సింధుకుమారి, గంగా స్రవంతి, గంగాదేవి, దీపలు ఉద్యోగం సంపాదించడం చాలా గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ కొనియాడారు. కళాశాల ప్రారంభమై మూడు సంవత్సరాల అయినప్పటికీ ఇప్పటికే దాదాపు 80 మంది విద్యార్థులు జాబ్ డ్రైవ్‌లో ఉద్యోగాలు పొందడం జరిగిందని ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్ తెలిపారు. గ్రామీణ కళాశాలలో విద్యార్థులు ఇలాంటి ఉద్యోగాలను పొందడం ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించడం పట్ల వారి తల్లిదండ్రులు కళాశాలకు, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాలలకు పోటీగా ఈ డిగ్రీ కళాశాల ఆదర్శంగా నిలుస్తున్నదని కావున విద్యార్థులు డిగ్రీ కళాశాలలో ప్రవేశం సంపాదించి ఉద్యోగాలు సంపాదించడానికి సువర్ణ అవకాశం ఏర్పడిందని పలువురు అధ్యాపకులు ప్రశంసించారు.

## 10, ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన పద్మశాలీయ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పద్మశాలీయ అభ్యుదయ సంఘం తరపున 27వ సంవత్సరం 10, ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన పద్మశాలీయ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నామని సంఘం సభ్యులు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు ఈ విషయమై కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పద్మశాలీయ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో 27వ ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవాన్ని మే 25న స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలీయ విద్యార్థులు ఇంటర్మీడియట్ లో బైపిసి, ఎంపిసి, సిఈసి, ఎంఈసి నుంచి అత్యధిక మార్కులు సాధించిన వారికి 5000, 4000 తొలి, రెండవ బహుమతిగా, అన్ని గ్రూపులలో 900 పైగా మార్కులు సాధించిన వారికి 3000 కన్సొలేషన్ బహుమతి, మొమెంటో, ప్రశంసాపత్రం అందిస్తామని, అదేవిధంగా 10లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు 4000, 3000, ప్రభుత్వ పాఠశాలలో చదివి 450 పైన మార్కులు సాధించిన వారికి 3000 కన్సొలేషన్ బహుమతి, మొమెంటో, ప్రశంసాపత్రం అందిస్తామని వివరించారు. 10వ తరగతిలో టౌన్ ఫస్ట్ సాధించిన పద్మశాలీయేతర విద్యార్థులకు 4000, మొమెంటో, ప్రశంసాపత్రం అందిస్తామని, ఎంసెట్, నీట్, ఐఐటి, జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ ర్యాంకు సాధించిన వారికి 5000 ప్రోత్సాహక బహుమతి, మొమెంటో, ప్రశంసాపత్రం అందిస్తామని తెలిపారు. కావున అర్హులైన విద్యార్థులు మే 17వ తేదీ లోపు పద్మశాలీయ కళ్యాణ మండపంలో కానీ, శ్రీరామ్ నగర్ లోని భవనారుషి దేవస్థానం ప్రక్క ఇంట్లో కానీ దరఖాస్తులు పొంది తిరిగి పూర్తి వివరాలతో అందించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9032705856, 9290571411, 9440 281069, 9440112624, 9989563739 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ప్రతిభ గల చెన్నా చంద్రబాబు, వద్ది నాగరాజు, అవ్వారు శ్రీనివాసులు, వద్ది ఉమానరసింహులు, జల దుర్గం ముని స్వామి, బోగా ఆనంద్, కోటా సంజీవరాయుడు, సోము జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని స్థానిక పాత మార్కెట్ లోని లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి (అన్నా చెల్లెలు) ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మూలవిరాట్టులైన లలితాదేవి, రతనాల వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

# బిల్టప్ సర్కిల్ హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

## ఆయుధాలు, సెల్‌ఫోన్లు స్వాదీనం - రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా

## జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ వెల్లడి

**కడప క్రైం - మేజర్‌న్యూస్ :** కడప పట్టణం బిల్డప్ సమీపంలో ఈనెల 15న జరిగిన షేక్ సాదక్ వలి (32) హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ తెలిపారు. వారి వద్దనుంచి హత్యకు ఉపయోగించిన రెండు కత్తులు, 3 సెల్ ఫోన్లు, ఒక డియో కంపెనీకి చెందిన స్కూటి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ కేసు, అరెస్ట్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ కడప పాత బస్టాండ్ నందు పండ్ల వ్యాపారము చేసుకునే రవీంద్ర నగర్ కాటికాపరి వీధికి చెందిన షేక్ సాదక్ వల్లి(32)ని ఈనెల 15న బిల్డప్ సర్కిల్‌లో హత్య చేయడం జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితులు రవీంద్ర నగర్ మరాటి వీధికి చెందిన బెల్దారి కూలి చప్పిడి రాయప్ప ఏ పెద్దోడు(35), మోచంపేటలో నివాసం ఉంటున్న బెల్దారి కూలి షేక్ గౌస్ బాష ఏ కాలియా (26), కడప మరియాపురంలో నివాసం ఉంటున్న కారు డ్రైవర్ శీలం బాలస్వామిని, కడప మరాటి వీధికి చెందిన హమాలి కూలి సుంకర వేంకటేశు(24)ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయిలకు గతములో పలు నేరాలలో పాల్గొన్నారు, వారికి గత నేర చరిత్ర కలదు. అందు వలన వారిపైన చెడునడత ఉన్నట్లుగా షీట్స్ కూడా తెరువడము జరిగినది. హతుడు షేక్ సాదిక్ వల్లి 2024 జూలై 19న జరిగిన చింపిరి వేంకటేశు హత్య కేసులో నిందితుడు. అప్పట్లో హత్యకు గురైన వెంకటేశ్ ప్రస్తుత కేసులో ఏ 1ముద్దాయి చప్పిడి రాయప్పకు అనుచరుడు. ఈ హత్య కేసులో అరెస్ట్ అయిన షేక్ సాదక్ వలి 2024 వ సంవత్సరము చివరిలో బయటికి వచ్చినట్లు, సదరు విషయము తెలుసుకొన్న ఏ1 ముద్దాయి అయిన రాయప్ప మరియు అతని స్నేహితులు ప్రతీకారంగా ఈ నెల 15న రాత్రి 8.20 గంటల సమయములో హతుడు, ఇంకొక వ్యక్తి ఇరువురు బిల్టప్ సర్కిల్ దగ్గర మౌర్య వైన్ షాప్ వద్ద ఉండడము గమనించి, ముద్దాయిలు ఒక పథకము ప్రకారము షేక్ సాదక్ వల్లితో మాట్లాడినట్లు గా నటించి, షేక్ సాదక్ వల్లి ని తన అనుచరుడిని (పిరి వేంకటేశు)ను చంపినందుకు ప్రతీకారంగా కత్తులతో పొడిచి హత మార్చడము జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ విషయం గురించి కడప తాలూకా స్టేషన్‌లో షేక్ సాదక్ అల్లి భార్య అయిన షేక్ యాస్మిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కడప తాలూకా సీఐ కేసు దర్యాప్తు ప్రారంబించినారు. కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప తాలూకా సీఐ అన్ని కోణాలలో ఈ కేసును దర్యాప్తు చేసి, ఈ కేసులో పరారీలో ఉన్న పైన తెలిపిన ముద్దాయిలను మంగళవారం ఉదయము 11.30 గంటలకు వై. జంక్షన్, రామరాజుపల్లె దగ్గర అరెస్ట్ చేసి, మృతున్ని చంపడానికి ఉపయోగించిన రెండు కత్తులను, మూడు సెల్ ఫోన్లు, నేరము జరిగిన తరువాత అక్కడ నుండి పారి పోవడానికి ఉపయోగించిన (3) స్కూటిని స్వాధీనం చేసుకోవడం అయినది. అతి తక్కువ సమయంలో మర్డర్ కేసులో ముద్దాయిలను అత్యంత చాకచక్యంగా పట్టుకోవడంలో కృషి చేసిన కడప తాలూకా సీఐ జి. వెంకటేశ్వర్లును, ముద్దాయిలను పట్టుకోవడానికి సహకరించిన ఎస్ఐ తులసి నాగ ప్రసాద్, ఎస్ఐ తాయర్ హుస్సేన్‌ను, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది హెచ్‌సీయస్ 747 విద్యా సాగర్, హెచ్ సి 1135 నాగరాజు, పీసీ 462 సుబ్బయ్య, పీసీ 1569 పుల్లయ్య , పీసీ 2921 రఘు రాముడు లను, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు అబినంధించారు.



# ఫ్యాక్టరీల యాజమాన్యం రాజకీయం చేయొద్దు : భూపేష్ రెడ్డి




**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలంలోని 3 సిమెంట్ కర్మాగారాలు గత 30 సంవత్సరాలుగా ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు ఫ్యాక్టరీలపై పెత్తనం కొనసాగిస్తున్నారని భూములు కోల్పోయిన ప్రజలు మా వద్దకు వచ్చి తమకు న్యాయం చేయాలని వాపోతున్నారని మంగళవారం చిలమకూరు ఫ్యాక్టరీ సమీపంలో ఎన్డీఏ పార్లమెంట్ అభ్యర్థి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. చిలమకూరు గ్రామ సమీపంలోని చిర్రాజు పల్లి, ఖర్చుకుంటపల్లె దండుపల్లె, కలమల్ల, పరిసర ప్రాంతాల ప్రజలు భూములు కోల్పోయిన వ్యక్తులకు జీవనోపాధి కలిగించాలని యాజమాన్యంతో ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. వీటిని ప్రజల సమస్యలపై మాట్లాడుతున్నామె తప్ప రాజకీయం చేయొద్దు అన్నారు. 1984 సంవత్సరంలో కర్మాగారం ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటివరకు ప్రజల ఆరోగ్య,వైద్య, విద్య, విధానంలో మార్పులు వస్తున్నా కూడా పట్టించుకోలేదన్నారు. సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద మంచినీటిని సరఫరా చేసిన పాపాన పోలేదన్నారు. ప్రజలందరికీ న్యాయం చేసేంతవరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తాం అవసరమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు భూములు కోల్పోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో భారతీయ జనతా పార్టీ

**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరుగాంచాడని బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి కొనియాడారు. అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర పార్టీ సూచనల మేరకు కడపజిల్లాలోని ఖాజీపేట మండల పరిధిలోగల బీరం శ్రీధర్‌రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్స్ నందు కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో “పీపు ల్ అవేర్నెస్ అభియాన్” కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్‌ను అనేక రకాలుగా అవమానపరుస్తూ ఆయన చనిపోయిన తర్వాత కూడా ఆయనకు ఢిల్లీలో అంతిమ సంస్కారాలు కూడా నిర్వహించకుండా రాజ్యాంగ ద్రోహం చేశారని నేడు ప్రధానమంత్రి మోడీ పంచరామాల పేరుతో ఆయన జన్మించిన చదివిన తిరగాడిన, ఆయన నివసించిన ప్రాంతాన్ని అభివృద్ధి పరచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘనమైన నివాళులర్పిస్తూ నేడు పార్లమెంటు ప్రాంగణంలో కూడా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, రవిచంద్ర రెడ్డి, బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బారాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మి నారాయణ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి రామకృష్ణ రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ తదితరులు కలిసి పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి నాయకుడు జహంగీర్ భాషా జన్మదిన వేడుకలు



**బద్వేలు మేజర్‌న్యూస్:** బద్వేలు పట్టణానికి చెందిన తెలుగు యువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు మైనారిటీ నాయకులు షేక్ జహంగీర్ భాషా జన్మదిన వేడుకలను మంగళవారం టిడిపి కార్యకర్తలు స్నేహితులు అభిమానులు నడుమ ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సిద్దవటం రోడ్‌లోని ఆయన కార్యాలయంలో సన్నిహితులతో కలసి కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా జహంగీర్ భాషా మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అన్న కాంటీన్‌లో మధ్యాహ్నం భోజనం చేసే వారికీ 350 టోకెన్లు ఉచితంగా అందచేశారు. అనంతరం పేద వృద్ధులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మునిరెడ్డి, యల్లారెడ్డి, సుబ్బారెడ్డి, జలారాజన్న, ఎస్సి కార్పొరేషన్ మాజీ ఈడి వెంకట సుబ్బయ్య, షైక్ ముస్తఫా, రసూల్ రఫీ, బిజివేముల చంద్రశేఖర్ రెడ్డి, గోరె గౌడుగునూరు ప్రతాప్, కృష్ణారెడ్డి, సలాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పురందేశ్వరి 66వ జన్మదిన వేడుకలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరి 66వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మంగళవారం ప్రొద్దుటూరు స్థానిక వైఎంఆర్ కాలనీలోని బిజెపి కార్యాలయంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా పురందేశ్వరి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి సి.వి. జయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి హరినారాయణ హాజరు కాగా, పలువురు బిజెపి పట్టణ నాయకులు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలలో విజేతలుగా నంద్యాల ఎద్దులు



**చాపాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిన్నగులువలూరు గ్రామంలో సి.ఎస్.ఐ చర్చి వార్షికోత్సవంలో భాగంగా వృషభరాజ్యములచే బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో నంద్యాల జిల్లా బాలయ్య గారి పల్లెకు చెందిన విష్ణువర్ధన్ రెడ్డి ఎద్దులు 3555 అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానంలో నిలిచాయి. పోటా పోటీగా జరిగిన వృషభ రాజుల బండలాగుడు పోటీలలో కడప జిల్లా కాజీపేట మండలం కల్లూరు గ్రామానికి చెందిన లక్ష్మీ రెడ్డి ఎద్దులు 3446.05 అడుగులు లాగి రెండవ స్థానంలో నిలిచాయి. అక్కంపల్లి టైగర్ మరియు కోనేపల్లి టైగర్ అని పిలవబడే ఇంద్రరెడ్డి గిత్తలు 3400.05 అడుగులు లాగి మూడో స్థానంలో నిలిచాయి. అలాగే కడప జిల్లా ఓబులంపల్లెకు చెందిన సతీష్ కుమార్ రెడ్డి ఎద్దులు 2958.08 అడుగులు లాగి నాలుగో స్థానంలోనూ, కడప జిల్లా ప్రొద్దుటూరు టౌన్ కుమ్మరి కొట్టాలకు చెందిన తేజ్ ఈశ్వర్ రెడ్డి ఎద్దులు 2762.10 అడుగులు లాగి 5వ స్థానంలోనూ,కడప జిల్లా పోతిరెడ్డిపల్లెకు చెందిన మదన్ మోహన్ రెడ్డి ఎద్దులు 2751.10 అడుగులు లాగి ఆరవ స్థానంలోనూ, కడప జిల్లా గొల్లపల్లికు చెందిన రామ్ చరణ్ ఎద్దులు 2666.03 అడుగులు లాగి ఏడో స్థానంలోనూ, ప్రకాశం జిల్లా, మర్రిపాలెం గ్రామానికి మల్లేశ్వరి ఎద్దులు2619.07 అడుగులులాగి 8వ స్థానంలో నిలిచారని నిర్వాహకులు తెలిపారు.

# గ్రామ సందర్శనలో పనుల పర్యవేక్షణ



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు గ్రామపంచాయతీ సందర్శనలో భాగంగా మంగళవారం ముద్దనూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద పారిశుద్ధ్య పనులు, ఎంపీపీ పాఠశాల, అంగన్వాడి పాఠశాల, ఎస్డబ్ల్యుపిసి, మునికోనలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు, తదితరులు పాల్గొన్నట్లు, ఎంపీడీవో ముకుందా రెడ్డి వివరించారు.

# నెరవేరిన గ్రామస్తుల సంకల్పం

## ప్రాచీన కట్టడాలను తలపిస్తున్న ఆలయ నిర్మాణం
## 30న గోపాయపల్లెలో విగ్రహ ప్రతిష్ట

రాజుపాళెం,మేజర్ న్యూస్: ఎప్పటినుంచోఆ గ్రామస్తులు అద్భుతమైన ఆలయం నిర్మించాలనేవారి సంకల్పం నెరవేరింది అనుకునేది తడువుగా పెద్ద ఎత్తున విరాళాలు అందించి పాత ఆలయాన్ని తొలగించి నూతనంగా రాతి కట్టడంతో అద్భుతమైన ఆలయాన్ని గోపాయ పల్లె గ్రామంలో నిర్మించారు ఆలయ నిర్మాణం చుట్టూ పురాతన శిల్పకళా నైపుణ్యం ఉట్టిపడుతోంది ఆగ్రామప్రజల సహకారంతో పెద్ద ఎత్తున నిధులు ఆలయనిర్మాణానికి సమకూరాయి ఆలయ నిర్మాణానికి రూ1.25 కోట్లు ఖర్చు చేశారు పునః ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు శ్రీ రామేశ్వర స్వామి,పార్వతీ పరమేశ్వరులు, గణపతి, నాగదేవతలు,ద్వజ,శిఖర నవగ్రహ,చౌడేశ్వరి దేవి పరివార దేవతలు ఇక్కడే కొలువై ఉన్నట్లుగా ఆలయంలో పునః ప్రతిష్ట జరగనుంది ఈనెల 28న సోమవారం ఉదయం 7.25 నిమిషాలకు గణపతి పూజ పుణ్యాహ వాచనం యాగశాల ప్రవేశం ప్రధాన దేవత కలశ స్థాపనలు మహా మంగళహారతి సాయంత్రం అగ్ని ప్రతిష్టాపన జలాధివాసం, జపములు తదితర పూజా కార్యక్రమాలు 29న మంగళవారం ఉద



యం ప్రాతః కాలపూజ యంత్రా అభిషేకం పరివార దేవతా హెూమములు గ్రామోత్సవము సాయంత్రం 5గంటల నుండి థాన్యాధివాసము, శయ్యాధివాసము 30న బుధవారం ఉదయం 8.15 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట దేవతామూర్తుల విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవములు కళాన్యాసము కక్ష్వా జ్వాల ప్రజ్వలన గోదర్శనము కుష్మాండబలి ప్రధానము మహా పూర్ణాహుతి కార్యక్రమాల అనంతరం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవము నిర్వహిస్తారు ప్రతిష్టా ఈపూజా కార్యక్రమాలు బ్రహ్మశ్రీ వేదమూర్తులు కైప నాగ వెంకట ఆనంద్ కుమార్ శర్మ ఆచార్యత్వంలో నిర్వహిస్తారు ఈ మూడు రోజులపాటు ఇక్కడికి వచ్చేభక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు



# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

## మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య కొనియాడారు. మంగళవారం మోడం పల్లె ఉర్దూ ఉన్నత పాఠశాల నందు వ్యాయామ ఉపాధ్యాయుడు కత్తి వెంకటసుబ్బారెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నందు పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, వ్యాయామ ఉపాధ్యాయ వృత్తి ప్రత్యేక మని విద్యార్థులను చదువుతో పాటు క్రీడలలో రాణించేలా తీర్చిదిద్దగలగటం విశేషమన్నారు. కాగా ప్రతి ఒక్కరి జీవితంలో పదవీ విరమణ భాగమని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మార్తల సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాలసిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# దిగుబడి పడి కొండేక్కిన మామిడి

## వెలవెలబోతున్న మామిడి మార్కెట్

కడప రూరల్ మేజర్ న్యూస్: వేసవిలో ఫలాల రాజు మామిడి మార్కెట్లోకి వచ్చిందంటే, ఇతర ఫలాల అమ్మకాలు మందగిస్తాయి. మంచి రంగు, రుచి గుమగుమ గుబాలింపులతో మామిడి ప్రియులను ఆకర్షించే మామిడి, దిగుబడి పడి మామిడి ధరలు కొండెక్కాయి. మండీలు, మామిడి ప్రియుల కొనుగోళ్లతో మామిడి పండ్ల మార్కెట్లు కళకళ లాడేవి. ఎక్కడ చూసినా తోపుడు బండ్లపై కనిపించే మామిడి, ఈ యేడాది మామిడి దిగుబడి పడి మామిడి విక్రయ మార్కెట్లు వెలవెల బోతున్నాయి. జనవరి నెలలో పూత దశ లో మామిడి వృక్షాలు పూత విరబూసి మామిడి రైతుల్లో ఆశలు రేకెత్తించింది, అధిక దిగుబడి వచ్చేలా పూత విర బూయడం వల్ల కౌలు రైతులు లక్షలు మామిడి వనాలకు చెల్లించి, కౌలుకు ముందుకొచ్చారు. అయితే వాతావరణ పరిస్థితుల కారణంగా మామిడి పూత రాల్చి, మామిడి రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. మందులు, ఎరువులకు పెట్టిన పెట్టుబడులకు తగ్గ దిగుబడి రాలేదని, ఆరు ఎకరాలు మామిడి తోటల నుండి 20 టన్నుల దిగుబడి రావాలని, కనీసం రెండు టన్నులు దిగుబడి కూడా రాలేదని, మామిడి రైతులు పెదవి విరుస్తున్నారు. కాస్త కోస్తా పూత నిలిచి స్వల్ప దిగుబడితో



మార్కెట్ లోకి వచ్చిన మామిడి ధరలు కొండెక్కి కూర్చున్నాయి. బేనీషా కిలో రూ, 130కి మార్కెట్లో మామిడిని వ్యాపారస్తులు విక్రయిస్తుండగా, తోపుడుబండ్లపై కిలో రూ, 150 కి విక్రయిస్తున్నారు. దిగుబడి పడి పెరిగిన మామిడి ధరలు విని మామిడి ప్రియులు బెంబేలెత్తుతున్నారు. గత ఏడాది వందకు నాలుగు కిలోలు ఇక్కడే కొనుగోలు చేశాం, ఇప్పుడు ఇంత ధరల అని మామిడి వ్యాపారులను కొనుగోలుదారులు ప్రశ్నిస్తున్నారు. దిగుబడి ఉంటే ధర పలకదు, ధర పలికితే దిగుబడి ఉండదు. ఇది మామిడి రైతుల పరిస్థితి.




# సమతుల ఆహారం ఆరోగ్యకరం

## ఖుషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

దువ్వూరు, మేజర్ న్యూస్ : సుమితుల ఆహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యకరంగా ఉంటారని కుషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తెలియజేశారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలైన డా. బి. ఎస్. కాంతిశ్రీ సమతుల ఆహరం తీసుకోవడంతో పిల్లలలో ఊబకాయం అదుపు చేయడం పై పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని మహాత్మ జోతిబాపూలె బి.సి. వెల్ఫేర్ బాలికల ఉన్నత పాఠశాల నందు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి శాస్త్ర వేత్త డాక్టర్ కాంతి శ్రీ మాట్లాడుతూ పిల్లలలో మారిన ఆహరపు అలవాట్లు, క్రీడలలో పాల్గొనక పోవడం, ఒకే చోటు కూర్చుని గాడ్జెట్ లను వాడటం వల్ల ఇటీవల కాలంలో ఊబకాయం సమస్య ఎక్కువగా కనపడుతుందని, దీనిని అదుపుచేయడానికి జంక్ ఫుడ్, శీతల పానీయాలు మొదలైనవి ఆహరంలో లేకుండా చూసుకోవాలని, అలాగే ఆటలు ఆడటం ద్వారా మనోవికాసం పెరుగుతుందని శారిరక శ్రమ ఉంటుందని వివరించారు. ప్రిన్సిపల్ పి. నిర్మల మాట్లాడుతూ పిల్లలకు తమ పాఠశాలలోని వసతి గృహంలో పోషక ఆహారాన్ని అందిస్తున్నామని, తల్లి దండ్రులు తమతో సహకరించి పిల్లలకు మంచి ఆహారాన్ని సెలవులలో అందించాలని కోరారు. ఓనిపెంట ఆరోగ్య కేంద్రం శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలం తీసుకోవాలని, వడ దెబ్బ తగలకుండా బయటకి వెళ్ళినప్పుడు, కాటన్ గుడ్డను తలకు చుట్టుకోవాలని వివరించారు. డాక్టర్ ఎన్. శ్రీ విద్యా రాణి మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ ను పాఠశాలలో వేసినది మరింత ముందుకు తీసుకెళ్ళాలని వారి వంట వారే పండించాలని తెలిపారు శాస్త్రవేత్త డా. ఎన్. ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ ఆహారంలో పండ్లను ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాలలో చదువుతున్న 122 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# అభ్యుదయ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో

# నేడు వల్లూరులో వైద్య శిబిరం

## మహిళా వైద్య నిపుణురాలు ప్రమోద

వల్లూరు,మేజర్ న్యూస్: అభ్యుదయ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి సహకారంతో మండల కేంద్రమైన వల్లూరులోని గణేష్ పురం బస్టాండు మెయిన్ రోడ్డు వద్ద బుధవారంఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు కడప నగరంలోని డా॥ ప్రమోద మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తారు ప్రముఖ మహిళా వైద్య నిపుణురాలు ప్రమోద, ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ లాపరోస్కోపిక్ సర్జన్ ఆధ్వర్యంలో స్త్రీవ్యాధులు సంతాన సాఫల్య వైద్య పరీక్షలు నిర్వహిస్తారు ఈ వైద్య శిబిరాన్ని వల్లూరు గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు



# 4న సోమేశ్వరస్వామి భూములు కౌలుకు వేలం

రాజుపాళెం,మేజర్ న్యూస్: టంగుటూరు గ్రామంలో వెలిసి ఉన్న అతి పురాతన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూములను ఒక ఏడాది పాటు కౌలుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయఈవో కె రామచంద్రచార్యులు తెలిపారు ఈనెల 24న గురువారం ఉదయం 11 గంటలకు సదరు శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో ఈ వేలం ఉంటుందన్నారు దేవస్థానం హక్కు భుక్తం కలిగిన టంగుటూరు గ్రామ పొలంలోని178.59 ఎకరాల భూమిని కౌలుకు వేలం వేస్తామన్నారు ఈ వేలంలో పాల్గొనే పాట దారులు రూ10 వేలు ధరావత్తు చెల్లించి పాల్గొనాలన్నారు ఈ వేలంలో హెచ్చు పటాదారుడు పాట మొత్తమును చెల్లించని యెడల ధరావత్తు సొమ్మును దేవస్థానమునకు జమ చేసి తిరిగి వేలంపాట నిర్వహిస్తామన్నారు ఈ వేలం పాటలో భూములు కౌలుకు రాని పాటదారుల ధరావత్తు సొమ్మును వాపసు ఇస్తామన్నారు

# మట్టి నమూనా సేకరణ

యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని హనుమన గుత్తి గ్రామంలో మంగళవారం మట్టి నమూనా కార్యక్రమం జరిగింది. సేకరించిన మట్టిని కమలాపురం సహాయ వ్యవసాయ సంచారకులు ఏవీ నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యర్రగుంట్ల మండలం మొత్తానికి 858 మట్టి నమూనాల సేకరణను లక్ష్యంగా ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ మట్టి నమూనాల పరీక్ష వలన రైతుల భూములలోని పోషక విలువల స్థాయిలను తెలుసుకోవచ్చు అని తెలిపారు. ఈ స్థాయిలను బట్టి ఎరువులను ఎంత మేరకు వాడుకోవాలో తెలుస్తుంది అని వివరించారు, దీనివలన రైతులకు ఎరువుల మీద అయ్యే ఖర్చు తగ్గించుకోవచ్చు అని మరియు ఏదన్నా సూక్ష్మ పోషకాల లోపాన్ని కనుగొని వాటిని సరైన మోతాదులలో పంటలకు అందచేయ్యడం వలన అధిక దిగుబడులకు ఆస్కారం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో



మండల వ్యవసాయ అధికారి యన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఈ మట్టి పరీక్షలు చేసుకోదలచిన రైతులు ఆయా గ్రామాలకు చెందిన రైతుసేవా కేంద్రాలలో ని గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించవలసిందిగా తెలిపారు.

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు

## ఎంపీడీవో రామకృష్ణ



దువ్వూరు, మేజర్ న్యూస్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025–26 ఏడాదికిగాను చంద్రన్న స్వ యం ఉపాధి పథకం కింద సబ్సిడీ రుణాల అందిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళ వారం ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ అర్హత కలిగిన ఎస్సీ కులాల వారు ఆన్ లైన్ ద్వారా ఈ సబ్సిడీ రుణాలకు మే 10వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. స్వయం ఉపాధి పథకాలైన మెడికల్ షాపు, ల్యాబ్ ఎలక్ట్రికల్ బ్యాటరీ చార్జింగ్ యూనిట్, ఎలక్ట్రిక్ ఆటో, ప్యాసింజర్ కారు(4విల్లర్) గూడ్స్ ట్రక్కు వర్మీ కంపోస్టు, సోలార్ ఎనర్జీ ప్రోడక్ట్ సెల్స్ ఇంటి లెసన్, బ్రిక్స్, జనరిక్ మెడికల్ షాపు, బ్యూటీ పార్లర్, ఫోటో వీడియోగ్రఫీ స్టూడియో, తదితర వాటికి దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు దరఖాస్తు దారులు వయోపరిమితి 21 నుండి 50 లోపల ఉండాలన్నారు ఆధార్ రేషన్ కుల, ఆదాయధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేయాలన్నారు.

# పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి తీవ్ర దిగ్భ్రాంతి



కడప మేజర్ న్యూస్ ప్రపంచ శాంతి మరియు మతసామరస్యానికి నిత్యం పోరాడిన పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మతమతాలకతీతంగా ప్రేమ, సహనంతో ప్రపంచాన్ని ఒకటిగా మలచేందుకు ఆయన చేసిన కృషి అసాధారణమని ఆమె తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ జీవితమే సార్వత్రిక మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిందని, ఆయన మరణం ద్వారా ప్రపంచం ఒక మహా నేతను కోల్పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో క్రైస్తవ సోదర,సోదరీమణులకు, పోప్ అభిమానులకు ఆమె ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# పోపు మరణం క్రైస్తవులకు. తీరని లోటు

## పోపుకి, శాంతి సేవా సొసైటీ ఘన నివాళి

కడప మేజర్ న్యూస్ మంగళవారం ఇందిరానగర్ లోని తన కార్యాలయం నందు పోపుగారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 డిసెంబర్ 17న అర్జెంటీనాలోని క్రైస్తవ కుటుంబంలో జన్మించిన ఆయన, వివిధ అంతస్తులలో క్రీస్తు ప్రభువు తనకు అప్పగించిన పనిని బాధ్యతగా పరిపూర్తి చేస్తూ 2023 మార్చి 13న కతోలిక పోపుగా రోమ్ నగరం వాటికన్ సిటీ నందు ఎన్నికయ్యారని నాటి నుంచి క్రైస్తవ అభివృద్ధి కోసం పేదల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూ, ప్రపంచ శాంతి కోసం, ముఖ్యంగా భవిష్యత్తు తరాన్ని ప్రేమ శాంతి కలిగిన కొత్త ప్రపంచాన్ని చూడాలని యువత సన్మార్గంలో నడవడం కోసం, ఆయన అనేక నూతన సంస్కరణలు ప్రవేశపెట్టి క్రైస్తవులను మంచి సన్మార్గంలో నడిపించిన ఆదర్శులని ఆయన కొనియాడారు.

# వరి చెత్త కట్టలు అగ్నికి దగ్ధం



రాజుపాళెం,మేజర్ న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో వరి చెత్త కట్టలు మంగళవారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో అగ్నికి దగ్ధమయ్యాయి ఆ గ్రామానికి చెందిన ఉప్పులూరు శేఖర్ రెడ్డి వరి చెత్త కట్టలు 500 చాకలి లింగన్న వరి చేత కట్టలు 380 కాలిపోయాయి ఇరువురికి సుమారుగా లక్ష రూపాయలు ఆస్తి నష్టం సంబంధించినది గుర్తుతెలియని ఆకతాయిలు ఈ పని చేసి ఉంటారని గ్రామస్తులు భావిస్తున్నారు ప్రొద్దుటూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు

# భానుడి భగభగ...

## 40 డిగ్రీలను దాటిన ఎండలు

## అప్రమత్తంగా వుండాలంటున్న నిపుణులు





ప్రొద్దుటూరు, (మేజర్ న్యూస్): భానుడు భగ్గుమంటున్నాడు. వాతావరణంలో వేగంగా మార్పులు వచ్చాయి. ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గుతోంది. దీంతో వేడి తీవ్రత పెరుగుతోంది. ఏప్రిల్ చివరిలోనే జిల్లాలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరువగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా నాలుగైదు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీంతో ఉదయం 10 గంటల నుంచే సూర్యుడు సుర్రమంటున్నాడు. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం వరకు ఎండ వేడి పెరగడంతో అత్యవసర పనులు ఉన్నవారు మాత్రమే బయటకు వస్తున్నారు. తలకు ఎండ తగలకుండా తగిన జాగ్రత్తలను తీసుకున్నా, పెరిగిన ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వృద్ధులు, చిన్న పిల్లలు ఎండ వేడిని తట్టుకునే శక్తి తక్కువగా ఉంటుంది. వేసవిలో వచ్చే జలుబు, పలు రకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యు లు సూచిస్తున్నారు. మరోవైపు పెరిగిన ఉష్ణోగ్రతలతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేస్తున్నారు.

**వడదెబ్బతో జాగ్రత్త..**

ఎండలు పెరగడంతో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించుకోలేని స్థితికి చేరితే, శరీరంలోని ఎలక్ట్రోలైట్స్, మినరల్స్, నీటి శాతం తగ్గి (డీహైడ్రేషన్) సత్తువలేని స్థితికి చేరటం వల్ల వడదెబ్బ వస్తుంది. దీంతో గుండె వేగంగా కొట్టుకోవడం, కండరాలు గట్టిపడడం, చర్మం ఎర్రగా మారటం, వాంతుల వంటి సూచనలు ఉండటం, వాంతి చేసుకోవడం, మూర్ఛ రావడం, తలనొప్పి, కోమాలోకి వెళ్లడం వంటి లక్షణాలు వడదెబ్బలో కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. వడదెబ్బ సోకిన వారికి వైద్యుల సలహాతో మందులను వాడడం, రోజుకు 10 నుంచి 15 గ్లాసుల నీరు తాగాలంటున్నారు. పండ్లు, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరినీరు, చెరుకు రసం ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు. తెల్లరంగు బట్టలు ధరించడం, బయటకు ఎండలో వెళ్లేవారు గొడుగు వాడటం, నల్ల కళ్లద్దాలు ధరించి, మసాలాలు, కారం, నూనెలు, ఫాస్ట్ ఫుడ్, మత్తుపానీయాలకు దూరంగా ఉండాలి.

**చిన్నారులు జాగ్రత్తగా ఉండాలి**

వేసవి కాలం ప్రారంభం కావడంతో చిన్నారులను ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో వెళ్లకుండా చూడాలి. కాటన్ దుస్తులు ధరించేలా చూడాలి. ఎండకు వెళితే తలకు రుమాలు కట్టుకుని, టోపీ పెట్టుకోవాలి. శరీర ఉష్ణోగ్రత పెరిగి జ్వరం రావడం, వాంతులు, విరేచనాలతో శరీరం శక్తిని కోల్పోతుంది. అత్యవసరం అనిపిస్తే వైద్యుడిని సంప్రదించాలి. వేడి కారణంగా చెమట శరీరం నుంచి వెళ్లడంతో సోడియం, పొటాషియం, ఎలక్ట్రోపొడర్ లేదా ఉప్పు, చెక్కర కలిపిన నీటిని బాగా తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఎక్కడ పడితే అక్కడి నీరు తాగడం వల్ల, అతిసార వ్యాధి ప్రబలే ప్రమాదం ఉంది. ఫాస్టుఫుడ్ సెంటర్లలో తినడం, ఐస్క్రీం లు, కుల్ఫీలు కలుషిత నీటితో తయారు చేసే అవకాశం ఉన్నందున వాటిని పిల్లలకు తినిపించక పోవడమే మంచిది.

**వృద్ధుల్లో సమస్యలు**

వృద్ధుల్లో దీర్ఘకాలిక వ్యాధుల ప్రభావంతో పాటు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఎండ వేడిని తట్టుకోలేరు. శరీరం డీహైడ్రేషన్కు గురైతే దీర్ఘకాలిక వ్యాధులపై మరింత ప్రభావం చూపేందుకు అవకాశం ఉంది. వేడిని తట్టుకునేందుకు శరీరానికి తగినంత నీరు అవసరం కాబట్టి, నీరు బాగా తాగడంతోపాటు, కొబ్బరి బోండాం, మజ్జిగ, నిమ్మర సం ఎక్కువగా తీసుకోవాలి. ఇంట్లో ఉండే గదిని చల్లగా ఉంచేలా చూడాలి. సౌకర్యంగా ఉండే కాటన్ దుస్తులను ధరించి, శరీర ఉష్ణోగ్రతలు పెరిగితే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వృద్ధుల్లో వేడిని తట్టుకునే స్థాయి తక్కు వ కావడం వల్ల గుండె సంబంధిత సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది. చెమట అధికంగా రావడంతో అలసటకు గురై, అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. కావున ఈ వేసవి కాలాన్ని కాస్త జాగ్రత్తగా వుండి అధిగమిద్దాం...

# సోషలిస్టు రాజ్య నిర్మాత నిత్య నూతనమార్గదర్శకుడు విఐ లెనిన్...!



బద్వేల్ మేజర్ న్యూస్..సోషలిస్టు రాజ్య నిర్మాత, విప్లవ మహా నాయకుడు కామ్రేడూ నిత్య నూతనమార్గదర్శకుడు.వి ఐ లెనిన్‌వి 155వ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ దోపిడి, పీడనల నుండి మానవ జాతిని విముక్తి చేసేందుకు ఈ భూమండలంపై ఆవిష్కరించబడిన గొప్ప శాస్త్రీయ సిద్ధాంతం మార్క్సిజం. అన్ని సంపదలకు మూలం శ్రమ అని, చరిత్ర పురోగతికి పరస్పర విరుద్ధ శక్తుల ఘర్షణే కారణమని, చరిత్రను నిర్మించేది ప్రజలేనని అన్నారు. రష్యాలో విప్లవాన్ని జయప్రదం చేసిన విప్లవ యోధుడులెనిన్ అసలు పేరు వ్లదిమిర్ ఇల్యిచ్ ఉల్యానోవ్. 1870 ఏప్రిల్ 22న జన్మించిన ఆయన 54 ఏళ్ళ వయసులో అస్తమించారని, జీవించింది తక్కువ కాలమే అయినా, ఆయన అనుసరించిన అనేక ఆచరణాత్మక మార్గాలు, రూపొందించిన బోధనలు నేటికీ నిత్యనూనమని చెప్పారు. లెనిన్ నిరంతర అధ్యయనశీలి, బోధకుడు, కార్యసాధకుడు. తన బలాన్ని, బౌద్ధిక శక్తులను పూర్తిగా శ్రమజీవుల ప్రయోజనాల కోసం, సౌభాగ్యం కోసం జరిగే పోరాటానికి అర్పించిన మహోన్నత మార్గదర్శకుడని, నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేస్తూ, సమాజ మార్పును వేగం చేయడమే లెనిన్‌కు నిజమైన నివాళి అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ ఖైరున్ బీ,పసుపుల మోక్షమ్మ, ఫాతిమా,బాలస్వామి, పాల్గొన్నారు.

# అర్బన్, రూరల్ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిలమకూరు హనుమగుత్తి గ్రామాలలో మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు పర్యవేక్షించారు. అనంతరం చిలమకూరు ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్సను పరిశీలించి హెల్త్ ఇండికేటర్స్ రివ్యూ చేసి గర్భవతుల నమోదు చేయాలని, ప్రతి గర్భవతికి అభయ ఐడి చేయాలని, అసంక్రమిత వ్యాధి సర్వే సక్రమంగా నిర్వహించాలని, డెలివరీ ఆరోగ్య కేంద్రాలలోని జరిగే విధంగా చూడాలని తెలిపారు. పుట్టిన పిల్లలు చేయడంలోనూ పర్సంటేజీ బాగా ఉండాలని తగ సూచనలు ఇచ్చారు. అన్ని ఇండికేటర్స్ లోను మన జిల్లా మొదటి స్థానంలో ఉండాలని సూచించారు. ప్రస్తుత వేసవి కాలం నందు ప్రజలే కాకుండా వైద్య సిబ్బంది కూడా తరచూ మంచినీరు సేవిస్తూ ఎండ తీవ్రతను అధిగమించాలని తెలిపారు. గ్రామంలో దోమల అభివృద్ధి కాకుండా ఏసీఎం స్ప్రేయింగ్ గెలిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోరమ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, యర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జోష్నా, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ సాయి చరిత రెడ్డి, డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి, లక్ష్మయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, వెంకటేశ్వర్లు, రవిశంకర్ రాజు, ఓబులేసు, లక్ష్మీ దేవమ్మ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దశాబ్దాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ

## కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అయిపోతుందన్నడం హాస్యాస్పదం

## పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ దశాబ్దాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ పులివెందులలో కనుమరుగవుతుంది అని కొంత మంది అనడం ఆశాశ్చతంగా ఉందని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎంతోమంది వస్తుంటారు, వారి ఆటలు సాగక వెళ్తూ ఉంటారు అంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అయిపోయిందన్నడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిన్న జరిగిన సార్వత్రే ఎన్నికల్లో పదివేలపైన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో స్థానికేతరులు ఎవరూ లేరని పులివెందుల నియోజకవర్గానికి చెందిన వారే ఉన్నారన్నారు. మాట్లాడేటప్పుడు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. కష్టపడి పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది తప్ప మనం పదవులు కావాలని కోరుకుంటే వచ్చేటివి కాదని ఆయన అన్నారు. ఎవరు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారో ఎవరు చేయలేదో అధిష్టానం అన్ని గుర్తిస్తూనే ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు రిపోర్ట్స్ వెళ్తూనే ఉన్నాయన్నారు. పార్టీ కోసం కష్టపడేవారుఏజెంట్గా కూర్చోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒకరు చెప్పితే మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో లేదన్నారు కష్టపడే వారిని గుర్తించి పదవులు కట్టబెట్టడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. పార్టీని వీడు వెళ్లేవారు ఏదో ఒక సాకు చూపి వెళ్లడం మామూలే అన్నారు. ఇలాంటి బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జంకేది లేదన్నారు. అధిష్టానానికి ఎప్పుడూ ఏమి చేయాలో అన్ని తెలుసు అన్నారు. మనం చెప్తే తెలుసుకునే అంత పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం లేదన్నారు. ఎవరైనా పార్టీలోకి రావచ్చు వెళ్ళవచ్చు కానీ నిందలు వేయడం మానుకోవాలని ఆయన హితువు పలికారు



# ప్రపంచ మలేరియా దినోత్సవం అవగాహన కార్యక్రమాలు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ప్రపంచ మలేరియా దినోత్సవం (ఏప్రిల్ 25) సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ : ఖాజా మొద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మలేరియా నివారణ, లక్షణాలు మరియు చికిత్సపై విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ప్రత్యేక ప్రసంగాలు, సమాచార లఘు చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ, “మలేరియా ను సమర్థవంతంగా నియంత్రించాలంటే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాకరాపురం వైద్యాధికారి డాక్టర్ శాంతి కుమార్, సబ్ యూనిట్ అధికారి శ్రీ సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఆరోగ్య కార్యకర్తలు సావిత్రి, ప్రేమలత పాఠశాల ప్రిన్సిపల్ హరిత, ఆశా కార్యకర్త సావిత్రి పాల్గొన్నారు.

# ఆర్‌పిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జవ్వాజి ఫణీంద్ర కుమార్

కడప ఎడ్యుకేషన్ ( మేజర్ న్యూస్) రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జవ్వాజి ఫణీంద్ర కుమార్ నియమితు లయ్యారు.కేంద్రమంత్రి రాందాస్ అత్వాలే.ఆ పార్టీ నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా ఎం వెంకట స్వామి ఆదేశాల మేరకు మంగళవారం విజయవాడలోని ఆ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మా రెడ్డి బ్రహ్మానంద రెడ్డి చేతుల మీదుగా ఫణీంద్ర కుమార్ నియామ క పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి అత్వాలే, నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా ఎం వెంకట స్వామి, దక్షిణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఎన్‌డి అజయ్ ప్రసన్నకు కృతజ్ఞతలు



తెలిపారు అంబేద్కర్ ఆశయాలకు అనుగు ణంగా, పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా బుడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చిత్త శుద్ధి తో పాటు పెడతానని చెప్పారు.రాజ్యాంగ పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జవ్వాజి ఫణీంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ ఏపి రాష్ట్ర నాయకులు పత్తి పాటి రవిశంకర్, రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ వై రమేష్ బాబు పాల్గొన్నారు



# ఘనంగా పురంధరేశ్వరి పుట్టినరోజువేడుకలు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు ప్రస్తుత రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరి పుట్టినరోజు వేడుకలు మంగళవారం పోరుమామిళ్ల లో ఘనంగా నిర్వహించారు. పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నారిశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ నాగేంద్ర, ఆర్థోపెడిక్ డాక్టర్ రవి లను అడిగితెలుసుకున్నారు. ఆసుపత్రికి రోగుల సంఖ్య రోజుకు రోజుకు పెరుగుతూ ఉంది డాక్టర్ల కొరత మరియు సిబ్బంది కొరత అధికంగా ఉందన్నారు. సమస్యను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్తామని మండల అధ్యక్షుడు నాగేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చా నారోజు రమణాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, మైనార్టీ మోర్చా జిల్లా నాయకురాలు షకీలా బేగం, అసెంబ్లీ కో కన్వీనర్ వల్లెంశెట్టి పండరి, మండల ఉపాధ్యక్షులు పోకల బ్రహ్మయ్య, కందుకూరి చెన్నయ్య, మండల మాజీ ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం, బి కోడూరు మండల నాయకులు శివారెడ్డి, తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడిఫై స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : డివైఎఫ్ఐ

జమ్మలమడుగు మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు పట్టణంలో ఎడిఫై స్కూల్ కు ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకపోయినా, స్కూల్ బిల్డింగ్ పూర్తి కాకపోయినా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ లు తెలిపారు.మంగళవారం నాడు ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయ అధికారి సౌజన్యకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పూర్తి అవ్వకముందే ముందస్తు అడ్మిషన్లు,ప్రచారాలు నిర్వహిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు చుట్టుప్రక్కల గ్రామాలలో పెద్ద పెద్ద హెర్డింగ్లు వేస్తూ విచ్చలవిడిగా ప్రచారాలు నర్ అహిస్తున్నారని తెలిపారు.ఈ స్థాయిలో ప్రచారాలు నిర్వహిస్తున్న విద్యా శాఖ అధికారులు ఏమాత్రం పట్టించు కోకపోవడం దారుణం అన్నారు.అంతే కాకుండా కనీసం స్కూల్ బిల్డింగ్ కూడా పూర్తి అవ్వలేదని తెలిపారు.ఒక వైపు విద్యా శాఖ అధికారులు ఎటు




వంటి గుర్తింపు లేదు అని చెపుతున్నా ఎడిఫై స్కూల్ యాజమా న్యం ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రచారాలు నిర్వహిస్తున్నారు అన్నారు. అధికారులు ఇప్పటికైనా ప్రొద్దుటూరు ఎడిఫై స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో చరణ్, నూర్ బాషా పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపిక




పులివెందుల మేజర్ న్యూస్ సాధారణ సాంప్రదాయ డిగ్రీ విద్యార్థులకు సైతం ఉద్యోగాలను కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన ఫలించేటట్టుంది రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ అధికారి ఆదేశాను ప్రకారం కడప జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు ఇందులో మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 5 మంది ఎంపిక కావడం చాలా హర్షించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాసులు తెలిపారు గ్రామీణ కళాశాల విద్యార్థులు ఇలాంటి ఉద్యోగాలను పొందడం ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు కళాశాల నుండి ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి రాధికా నాయకత్వంలో 8 మంది విద్యార్థులు హాజరవ్వగా అందులో ఐదుగురు విద్యార్థులు బీకాం కు చెందిన పి వసంత డి సింధు శ్రీ నీలిమ కే.వి చందన ఎం మేరీలు ఉద్యోగం సంపాదించడం చాలా గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ కొనియాడారు వీరికి కడపలోని డోను బీపీఓ అండ్ ఐటీ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగం రావడానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి బాలనారాయణ అభినందనలు తెలిపారు ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు పలువురు అధ్యాపకులు ప్రశంసించారు

# సెయింట్ ఆంటోనీ పాఠశాలలో ప్రతిభావంతులకు, సర్టిఫికెట్ల ప్రదానం

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరం చదివిన, విద్యార్థిని విద్యార్థులకు సంవత్సరాంత పరీక్షలలో తరగతుల వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, ర్యాంకులు సాధించిన వారికి పాఠశాల కరస్పాండెంట్, చిత్త రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివినట్లయితే జీవితంలో ఆనందంగా సుఖంగా ఉంటారని ఆయన అన్నారు. అలాగే “శ్రమ మీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని” ఆయన అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్, చిత్తా ప్రభావతి మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులు ఎండలకు తిరగకుండా, వడదెబ్బ తగలకుండా, చెట్ల నీడన ఆడుకుంటూ, అలాగే చదివే సమయంలో చదువుతూ ,తల్లిదండ్రులకు పనిలో అండగా ఉండాలని ఆమె తెలిపారు. అలాగే మన పాఠశాలలో చేసిన అనేక కార్యక్రమాలను యూట్యూబ్ ద్వారా



స్నేహితులకు, బంధువులకు, సమాచారాన్ని పంపించాలని వారు తెలిపారు. మొబైల్స్ వాడకంలో మంచిని తీసుకొని, చెడును దూరం చేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం వేడుకలు

పులివెందుల మేజర్ న్యూస్ వాతావరణ సంక్షోభంపై దృష్టి సారిస్తూ ప్రపంచంలోని దేశాలన్నీ ఏప్రిల్ 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుకోవడం ఆనందకరమని ఫుడ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ్ అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కిషోర్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫుడ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఏర్పాటుచేసిన సమగ్ర వ్యవసాయ పద్ధతులు మిద్దె తోటల పెంపకం, సేంద్రీయ వ్యవసాయం, హైడ్రో ఫోనిక్స్ లాంటి అదునాతన సాంకేతికను సూచించే విధంగా వివిధ వర్కింగ్ మోడల్స్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది లక్ష్మీపతి, లక్ష్మీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.





# లోక నాయకుడు పోప్ ఫ్రాన్సిస్

## మహోన్నత వ్యక్తిని కోల్పోయిన ప్రపంచ కతోలిక క్రైస్తవ్యం

కడప మేజర్ న్యూస్ ప్రపంచవ్యాప్తంగా కతోలిక మతాన్ని మరింత వ్యాప్తి చేసిన శాంతి దూత పోప్ ఫ్రాన్సిస్ అని కడప మెత్రాసన బిషప్ మోస్ట్ డాక్టర్ సగినాల పాల్ ప్రకాష్ అన్నారు. గత సోమవారం రోమ్ నగరం వాటికన్ సిటీలో మరణించిన పోప్ ఫ్రాన్సిస్ కు మంగళవారం కడప మెత్రాసనం లోని బిషప్ హౌస్ నందు విజీ తలారి బాలరాజు, కడప డిన్ ఎండి ప్రసాద్ రావు తదితర గురువులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. ప్రపంచంలో అనేక రకాలుగా మనుషులు దారి తప్పి ఒకరిపై ఒకరు ఈర్ష ద్వేషాలతో యుద్ధాలు చేసుకుంటూ అమాయకులైన ప్రజలను సైతం ఇబ్బంది పెడుతున్న నేపథ్యంలో ఫ్రాన్సిస్ పోప్ శాంతి కోసం అనేక దేశాల అధ్యక్షులతో సంప్రదించి, మధ్య యుద్ధాలు వద్దు - ప్రేమ ముద్దు అనే సందేశాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తిని అన్నారు. ముఖ్యంగా భారతదేశం అన్న భారత సంస్కృతి, ఈ ప్రాంత ప్రజలు అన్న ఆయనకు ఎంతో ప్రేమ అని చెప్పేవారని అన్నారు. ప్రధానంగా తెలుగువారి మీద ఎంతో ప్రేమ కలిగి ఉండేవారని, ఆ కారణం చేతనే తెలుగు రాష్ట్రం నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక కార్డినల్ కూడా ఆయన నియమించారని తెలిపారు. కతోలిక విశ్వాసుల మనుగడ కోసం వారి సంక్షేమం కోసం అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి వారికి ఎంతో సేవ చేశారని చెప్పారు. ప్రపంచ క్రైస్తవ ప్రజలు, ఎంతో దిగ్భాంతి నివ్వక్తం చేశారని తెలిపారు.

# పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

## సిడిపిఓ ముంతాజ్ బేగం

గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ముద్దనూరు ఐసిడిఎస్ సిడిపిఓ ముంతాజ్ బేగం తెలిపారు. మంగళవారం ముద్దనూరు3 అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని తీసుకునే విషయంలో ఎలాంటి అశ్రద్ధ వహించకూడదన్నారు. పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల లోపు మెదడు అభివృద్ధి చాలా వేగవంతంగా జరుగుతుందని, కాబట్టి సరైన పోషకాహారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కాంప్లిమెంటరీ ఫీడింగ్ పై అవగాహన కల్పించారు. అందుబాటులో ఉండే చిరుధాన్యాలు,సీజన్లో దొరికే సీజనల్ పండ్లు, ఆకుకూరలు కూరగాయలను తీసుకోవాలని తల్లులకు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సిహెచ్ ఉమారాణి, అంగన్వాడీ టీచర్ కిరణ్ మై పాల్గొనడం జరిగిందని తెలిపారు.



# నేడు పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల



కడప మేజర్ న్యూస్ఏపీలో 10వ తరగతి రాసిన విద్యా ర్థులు వారి తల్లిదండ్రు లు ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. ఏప్రిల్ 23వ తేదీన 10వ తరగతి రెగ్యులర్ తో పాటు సార్వత్రిక విద్యాపీఠం పది ఇంటర్మీడియట్ ఫలితాల సైతం విడుదల చేయనట్లు ఏపీ విద్యా శాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు తెలిపారు. ఫలితాల కోసం అధికారిక 3 %https:// bse.ap.gov.in, https:// apopen-school.ap.gov.in% లో హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేసి తెలుసుకో వచ్చు. వాట్సాప్లో మన మిత్ర లేదంటే లీప్ యాప్ ద్వారా కూడా ఫలితాలు తెలుసుకునే అవకాశం ఉందని విజయ్ రామరాజు గుర్తుచేశారు. అంతేకాకుండా వాట్సాప్లో 9552300009 నంబర్కు Hi అని మెసేజ్ పంపించడం ద్వారా కూడా ఏపీ ఎస్ఎస్సీ ఫలితాలు తెలుసుకోవచ్చు. ఇవేకాకుండా అనేక ఇతర ఆన్లైన్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీలు తమ వెబ్సైట్స్ ద్వారా ఏపీ టెన్త్ క్లాస్ రిజల్ట్స్ డైరెక్ట్ లింక్ అందిస్తున్నాయి. ఇక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల విషయానికొస్తే, వారు తమ స్కూల్ క్రెడెన్షియల్స్ సహాయంతో అధికారిక వెబ్సైట్లోకి లాగిన్ అవడం ద్వారా విద్యార్థుల ఫలితాలను నేరుగా డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంది.



# ముద్దనూరు ఆసుపత్రిని పరిశీలించిన డిఎంహెచ్ఓ

## వైద్యాధికార సిబ్బందికి సలహాలు, సూచనలు

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నాగరాజు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తో పాటు డిప్యూటీ డిఎంహెచ్వో శివప్రసాద్ రెడ్డి, జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి వెంకట్ రెడ్డి, తదితర జిల్లా అధికారులు మంగళవారం ఇక్కడికి విచ్చేసి ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించడం జరిగిందని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారన్నారు. ముద్దనూరు ప్రభుత్వఆసుపత్రి లో కంప్యూటర్ గదిని, ఫార్మసీ రూమ్ను, ల్యాబ్ను పరిశీలించారని, ఆసుపత్రి పరిసరాలను, ఆసుపత్రి లోపల పరిశుభ్రముగా ఉంచుకో వాలని డాక్టర్ శ్రీకాంత్కు తెలపడం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల ను చేసి టార్గెట్ పూర్తి చేయాలని, ఫీల్డ్ సిబ్బంది రోజు ఫీల్డ్లో వుండాలని, వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు తెలియ జెయాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఓ ఆర్ యెస్ జింక్ కార్నర్స్ ప్రతి అంగన్వాడీ కేంద్రం లో ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారని వివరించారు. కార్యక్రమంలో ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీకాంత్, హెల్త్ ఎడ్యుకేటర్ ఇటిక్యాల వెంకటేశ్వర్లు, ముద్దనూరు ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, హెల్త్ సూపర్ వైజర్లు రాఘవ, శోభా కుమారి, రామారావు, ఫార్మసిస్ట్ జగదీశ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన బాలికలకు ప్రోత్సాహం

## విద్యార్థినిలను అభినందించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లి తలిశెట్టీ బాలికాల ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినిలను మంగళవారం రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభినందించారు. అనంతరం ఉత్తీర్ణత సాధించిన బాలికలకు నగదు ప్రోత్స హం అందించారు. మీరు సాధించిన విజయం మొదటి అడుగు మాత్రమే నని, నిరంతరం కృషి చేస్తూ మరింత పట్టుదలతో చదివి మరిన్ని విజయాలు సాధించి మీ భవిష్యత్తు ను బంగారు బాటగా మలుచుకోవాలని విధ్యార్థినిలకు సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల లో విద్యార్తులను చదివించాలని కోరారు 16, 340 డిఎస్సీ ఉపాధ్యాయ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తుందని తెలి పారు. విధ్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యార్థులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జీవి రమణ, మాజీ మండల అధ్యక్షుడు మల్లంగి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వి రమేష్, డాక్టర్ సుబ్బారెడ్డి, సింగారెడ్డి జయ శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పోతిరెడ్డి శివ, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, లక్ష్మణ్, రామ్మోహన్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు హయాంలో షాదీ ఖానా

## ఆనాడు ఈద్గాను కూలగొట్టినప్పుడు ఏమయ్యారు ?

## రాష్ట్ర నామినేటెడ్ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ వైకాపా ముస్లిం నాయకులు మాట్లాడడం దురదృష్టకరమని, చంద్రబాబు హాయంలో పులివెందులకు షాదీఖానా తీసుకొచ్చారని రాష్ట్ర నామినేటెడ్ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ముస్లిం నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి మాట్లాడిన మాటలు అవాస్తవమని వైకాపా ముస్లిం నాయకులు అనడం దురదృష్టకరమని, 2010 సంవత్సరం లో ముస్లింలు ఈద్గా ఏర్పాటుకు 2.62 సెంట్ల భూమిని అప్పజెప్పారని, అయితే ఒక వైకాపా రౌడీషీటర్ ఆ భూమిని ఆక్రమించుకొని ఈద్గాను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ధ్వంసం చేసిన ఈద్గాను అప్పట్లో వైయస్ మనోహర్ రెడ్డి కూడా పరిశీలించారన్నారు. అయితే ఈద్గా ఏర్పాటుకు భూమిని వైఎస్ కుటుంబ సభ్యులు అప్పజెప్పలేదన్నారు. దీంతో బీటెక్ రవి ఒక సమావేశంలో ఈద్గా ఏర్పాటుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్ కుటుంబ సభ్యులు ఈద్గాను ఆక్రమించుకున్న వైకాపా రౌడీ షీటర్కు డబ్బులు ఇచ్చారేమో కానీ అసలైన భూమి యజమానులకు ఇవ్వలేదన్నారు. అలాగే ఈద్గాను కూల్చినప్పుడు ఈ ముస్లిం వైకాపా నాయకులు ఎక్కడికి పోయారు ? అని ఆయన ప్రశ్నించారు. ఆనాడు ముస్లింలు ఈద్గా ఏర్పాటు కోసం వైఎస్ ఇంటి చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు హాయంలో పులివెందులలో షాదీ ఖానాను నిర్మించారన్నారు. రంజాన్ పండుగకు చంద్రబాబు నాయుడు నిరుపేద ముస్లిం కుటుంబ సభ్యులకు రంజాన్ తోఫాను అందించే వారన్నారు. ముస్లింలు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్కసారి అయినా ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టారా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా వైకాపా ముస్లిం నాయకులు వాస్తవాలు మాట్లాడాలని ఆయన ఇతవు పలికారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు రహంతుల్లా, నాగిన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పశు పోషణతో రైతులకు ఆర్థిక బలం..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, మేజర్‌న్యూస్:** గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జేడీ డా.శారదమ్మ అధ్యక్షతన పశుసంవర్ధక శాఖ జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై ఆ శాఖలో విభాగాల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం అంతా పాడి, పశు సంపద పైనే ఆధారపడి జీవిస్తోందని.. పశు పక్షాదులు, పెంపుడు జంతువుల సంరక్షణతోనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖలను మరింత పటిష్టం చేసే దిశగా భారత ప్రభుత్వం నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పాడి, పశు సంవర్ధక శాఖల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఎన్.ఎల్.ఎం. పథకంను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు పశు సంవర్ధక శాఖ కీలకమైన. పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లాలో పశుపోషణ, జంతు సంరక్షణ చాలా చక్కగా జరుగుతోందని, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసారు. జిల్లాలో కోడి గుడ్ల ఉత్పత్తి చాలా తక్కువ ఉందని, అలాగే మాంసం ఉత్పత్తులను కూడా జిల్లాలో అధికంగా పెంచాలన్నారు. మాంసం ఉత్పత్తికి జిల్లాలో అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్నాయని ఆ దిశగా రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహించాలన్నారు. లైవ్ స్టాక్ మిషన్ ద్వారా.. జిల్లాలో మేలు రకమైన అనిమల్స్ జాతులు ఉత్పత్తి చేయాలన్నారు. జిల్లాలో పలు ఉత్పత్తికి అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్నాయని పాల ఉత్పత్తిలో జిల్లా ముందంజలో ఉందని.. పాడిరైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ఔత్సాహిక పాడి, పాల ఉత్పత్తి దారులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించాలన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా... ప్రభుత్వం అందించే రాయితీలతో యువతకు పారిశ్రామిక పశుసంవర్ధక రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. జిల్లాలో పౌల్ట్రీ, షీప్, గోట్ పెంపకాలను అభివృద్ధి చేయాలన్నారు. అవసరం ఉన్నచోట గోకులాలను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు కేవలం ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు అందించడమే కాకుండా ప్రొఫైషనల్ గా ఆలోచించి.. తాము పనిచేసే మండలాల్లో అన్ని రకాలుగా ఆయా



రంగాల అభివృద్ధికి కావాల్సిన సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్.ఎల్.ఎం.) పథకం యొక్క అవశ్యకతపై పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకం దార్లు, పెంపుడు జంతువులను పెంచేవారికి పూర్తిస్థాయి అవగాహన పెంచాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా.. గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా ఆర్థిక పురోగతి కొరకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా గొర్రెలు మరియు మేకల పెంపకం, కోళ్ళ పెంపకం, పందుల పెంపకం, పశుగ్రాస, దాణా తయారీలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం వంటి ప్రక్రియలను చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా అసంఘటితంగా ఉన్న పశు సంవర్ధక రంగాన్ని వ్యవస్థీకృత రంగంలోకి తీసుకువచ్చి పాలు, గ్రుడ్లు, మాంసం ఉత్పత్తిని పెంచడం జరుగుతోందన్నారు. ఆయా ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మినీ గోకులాలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసం అవసరం అయిన అనుకూలతలను నివేదించాలన్నారు. త్వరలో జిల్లా లెవెల్ కాంక్లేవ్ కూడా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ పథకం ద్వారా ఉపాధి కల్పన, వ్యవస్థాపకత అభివృద్ధి, ప్రతి జంతు ఉత్పాదకతను పెంచడం మరియు గొడుగు పథకం అభివృద్ధి కార్యక్రమం కింద మాంసం, మేక పాలు, గుడ్డు, ఉన్ని ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదనపు ఉత్పత్తి, దేశీయ డిమాండ్లను తీర్చిన తర్వాత ఎగుమతి ఆదాయానికి కూడా సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, డ్వామా పీడీలు ఆనంద్ నాయక్, ఆదిశేషారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి, పశుసంవర్ధక శాఖ డిడిలు, ఏడీలు, పశు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికల ఆలోచన పిచ్చి తుగ్లక్ ఆలోచన

## అనవసరం,అసాధ్యం,ఆచరణ సాధ్యం కాదు
## ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి.డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జమిలి ఎన్నికల ఆలోచన ఒక పిచ్చి తుగ్లక్ ఆలోచన అని,ఇది అనవసరం, అసాధ్యం, ఆచరణ సాధ్యం కాదని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశమంతటా ఒకేసారి లోక్‌సభకు, అసెంబ్లీకి, స్థానిక సంస్థలకు (జమిలి)ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదన్నారు. ఇది జరగాలంటే రాజ్యాంగంలో ఆర్టికల్ 83,85,142,144,356 కు రాజ్యాంగ సవరణలు జరగాలి. అది జరగాలంటే లోక్‌సభలో, రాజ్యసభలో మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి. లోక్‌సభలో 362 మంది కావాలి. కానీ మోడీ ప్రభుత్వానికి 293 మంది మాత్రమే వున్నారు. రాజ్యసభలో 164 మంది కావాలి. 121 మంది మాత్రమే వున్నారు. రాజ్యాంగ సవరణ జరగకుండా జమిలి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదు. జమిలి ఎన్నికల వలన ఎన్నికల ఖర్చు తగ్గుతుందని చెప్పడంలో వాస్తవం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో ఎన్నికల వ్యయం 0.01 శాతం మాత్రమే. మోడల్‌కోడ్ వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని చెప్పడంలో వాస్తవం లేదు. పాత పథకాలు కొనసాగుతాయి. కొత్త పథకాలను ఎన్నికల కమీషన్ అనుమతి తీసుకొని అమలు చేయవచ్చు. జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. అవినీతి విశృంఖలం అవుతుంది. నియంతృత్వానికి దారి తీస్తుంది.అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశాలలో కూడా జమిలి ఎన్నికలు లేవు. చివరకు ఎన్నికలే ఎందుకు అనే పరిస్థితి వస్తుందని తులసి రెడ్డి అన్నారు.

# శ్రీనివాస పాఠశాలలో ఎమ్మెల్సీకి ఘనంగా సత్కారం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీనివాస పాఠశాలలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. శ్రీనివాస పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అ పాఠశాలను సందర్శించారు. ఈ నేపథ్యంలో పాఠశాల కరస్పాండెంట్ కేశవులు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని సాదరంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని కోరారు. విద్యార్థులు కూడ తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని చదువు కోవాలని సూచించారు. వేసవి సెలవుల్లో చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని కోరారు. క్రమ శిక్షణతో ప్రణాళిక బద్ధంగా చదివితే అనుకొన్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు అన్నారు. చదువుతో పాటు క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేశవులు, టిడిపి నేతలు జివి రమణ, డివి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి శివ, భాను, వేమిరెడ్డి కృష్ణారెడ్డితో పాటు పాఠశాల ఛైర్మన్ లక్ష్మి కాంతమ్మ, డైరెక్టర్ చంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్త సమస్యల పరిష్కరించాలి.. ఏఐటీయూసీ

**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** రెండు దశాబ్దాలకు పై పడి చాలీచాలని వేతనాలతో ప్రజలకు సేవ చేస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షులు మరియమ్మ ఏఐటీయూసీ పట్టణ నాయకులు ప్రసాదు ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం నాడు జమ్మలమడుగు ఆర్డిఓకార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాల నుండి ఎలాంటి విద్యా అర్హత లేకుండా వయసుతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేస్తూ వస్తున్న ఆశ కార్యకర్త సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అని కరోనా కష్టకాలంలో కూడా సేవ చేసిన ఘనత ఆశ వర్కర్లకి ఉందని కరోనా కాలంలో 6000 రూపాయలు అలవెన్స్ ప్రకటించి ఇంతవరకు ఇవ్వకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యమే అన్నారు.ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఎవరైనా ఆశ కార్యకర్త మరణిస్తే కుటుంబంలో వారికి ఉద్యోగం



కల్పించాలని ఇలా అనేక సమస్యల పైన వారు నిరసన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు విజయమ్మ, సరళ, బాలగంగమ్మ, ప్రభాతి, కమలమ్మ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు..

# భార్య భర్తల సమస్యను రాజకీయం చేయవద్దు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** భార్య భర్తల సమస్యను కొందరు వ్యక్తులు రాజకీయం చేయడంతో కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఇది మంచిది కాదని పఠాన్ మునవర్, ఖాసీం వలిలు పేర్కొన్నారు. మంగళవారం నందిపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం వీరపునాయునిపల్లె మండలంలోని నేలతిమ్మయ్యగారిపల్లెకు చెందిన పెద్ద బాదుల్లా కుమార్తె షీరిన్ భానును వివాహం చేసుకున్నట్లు చెప్పారు. అయితే వివాహం అయినప్పటి నుం చి భార్య భర్త మధ్య విభేదాలు ఎప్పుడు లేవు, భార్యను ఎప్పుడు హించంచలేదని మునవర్ తెలిపారు. చిన్న మాట విషయంలో తన భార్య అయిన షీరీన్ పుట్టింటికి వెళ్లిందని చెప్పారు. పెద్ద మనుషులను తీసుకొని వచ్చి సంజాయిషీ చెప్పక పోగా చిన్న బాదుల్లా అనే వ్యక్తి ఘర్షణ జరగడానికి మూల కారణం అన్నారు. అలాగే చిన్న బాదుల్లా అనే వ్యక్తి రాజకీయం చేసి వేంపల్లెలోని బిడ్డాల మిట్ట ప్రాంతంలో ఉన్న అబ్దుల్‌తో పాటు మరి కొందరికి పిలుచుకొని వచ్చి మా కుటుంబంపై దాడి చేశారని తెలిపారు. గ్రామస్తులు అడ్డుకోవడం వలనే మేము ప్రాణాలతో బయట పడినట్లు చెప్పారు. కుటుంబ సమస్యలను రాజకీయాలకు అట్టగట్టడం సరిదైంది కాదన్నారు.

# అంగన్వాడి వర్కర్‌ను బెదిరించి ఆమె భర్తపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి : సిఐటియు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** అంగన్వాడి వర్కర్ వారి భర్తపై దాడిని ఖండిస్తూ ఈరోజు జమ్మలమడుగు అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపిన సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్. అనంతరం వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు రూరల్ ప్రాంతంలో అంగన్వాడి సెంటరుకు ఇవ్వాల్సిన రేషన్ సరుకులను ఇస్తామని సదరు రేషన్‌షాప్ దారుడు అంగన్వాడి టీచర్‌తో తంబు వేయించుకొని ఒకటి రెండు రోజులు గడుస్తున్న సెంటరుకు ఇవ్వాల్సిన రేషన్ సరు కులు ఇవ్వనందున సదరు టీచర్ ఆవేదనతో మీరు బయోమెట్రిక్ వేయించుకొని రేషన్ ఇవ్వకపోతే సెంటర్లో ఉన్న పిల్లలకు గర్భవతులకు, బాలింతలకు నేను ఏరకంగా వారికి ప్రోటీన్ ఫుడ్డు పెట్టగలనని అడగడంతో సంబంధిత డీలర్ నువ్వు ఏమైనా చేసుకో నాకు సంబంధం లేదు అని నాకు అధికారులు తక్కువ రేషన్ ఇచ్చారంటూ బెదిరింపు ధోరణితో చెప్పాడు.అంగన్వాడి టీచర్ దిక్కుతోచని స్థితిలో వారి భర్తకు ఈ విషయం చెప్పడంతో వారు డీలర్‌తో మాట్లాడుతూ మీదగ్గర రేషన్ లేకపోతే తంబు ఎందుకు వేయించుకున్నారని అడగగా మీకు ఈవిషయం సంబంధం లేనిదని డీలర్ చెప్పడంతో టీచర్ భర్త గట్టిగా వాదించడంతో అతనిపై దాడి చేసి గాయపరిచారని అన్నారు.ఈసంఘటనపై




సంబంధిత ఐసిడిఎస్ అధికారులు అలాగే ఎమ్మార్వో స్పందించి, అతని రేషన్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బాధ్యుడికి మెరుగైన వైద్యం అందించి దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు కట్టాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీలకు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అబ్రహం, ప్రభాకర్, వెంకటయ్య,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ధరిత్రీ దినోత్సవం

**కడప, మేజర్‌న్యూస్ :** ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాషా మాట్లాడుతూ ధరిత్రీ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విశ్వంలో జీవరాశి పెరుగుతున్న గ్రహం భూమి మాత్రమే కాబట్టి మనం మన పెరుగుదలకు మన పురోభివృద్ధికి తోడ్పాటు నిచ్చే నేలతల్లిని జాగ్రత్తగా కాపాడుకోవాలని చక్కటి కవిత ద్వారా వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో బోటనీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ప్రపంచ ధరణి దినోత్సవం ను జరుపుతారని తెలియజేశారు. ఈ ప్రపంచ ధరిత్రి దినోత్సవం 1970 లో ఏప్రిల్ 22న ప్రారంభించారు తర్వాత దీనిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న నిర్వహించటం జరుగుతుంది ఈ సంవత్సరం ఈ ధరణి దినోత్సవం థీమ్ మన శక్తి-మన గ్రహం. 2022 సంవత్సరంలో నిర్ణయించిన గ్రీన్ పాలసీ ప్రకారం పునరుత్పాదక శక్తిని మూడు రెట్లు పెంచే విధంగా భూమిపై ఉండే కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. తదనుసారంగానే మన దేశం యందు సౌర శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేయటం ప్రారంభమైంది ఇది ప్రస్తుతం ప్రతి ఇంటిపైన సోలార్ పలకలను ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేసినట్లయితే కచ్చితంగా మనం పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు. అంతేకాకుండా నిత్యం మన జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమై ఉన్నది ప్లాస్టిక్ లేకుండా ఆరోజును పూర్తి చేయడం చాలా కష్టసాధ్యమైన పని. కాబట్టి క్రమక్రమంగా ప్లాస్టిక్‌ను తగ్గిస్తూ భూ కాలుష్యాన్ని తగ్గించాలి అంతేకాకుండా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను అసలు వాడరాదు. రీసైకిల్ చేయగల గాజు సీసాలను సంచులను తమ నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం తెలియజేశారు.



# మానసిక బుద్ధిమంతుల మధ్య దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలు

పులివెందుల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఇప్పట్ల సమీపంలోని దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమం నందు పండ్లు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి భాజపా రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ మాట్లాడుతూ నాయకత్వ పటిమ పార్టీ పట్ల నిబద్ధత ,దేశం పట్ల అంకితభావం ,బహుభాషా కోవిదురాలు,అయినటువంటి శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో మోడీ ఆశయాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందేలా కృషి చేయడంలో శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు.అలాంటి నాయకురాలి నాయకత్వంలో పనిచేయటం కార్యకర్తలందరికీ గర్వంగా ఉందని కొనియాడారు .భవిష్యత్తులో ఆమె దేశం గర్వించే అత్యున్నత స్థానంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేష్ రెడ్డి, కడప జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీరాములు పులివెందుల భాజపా సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి , పులివెందుల మండల అధ్యక్షులు యంగోల .నవీన్ , కిసాన్ మోర్చా కన్వీనర్ ఉపేంద్ర రెడ్డి , లింగాల మండల అధ్యక్షులు విష్ణు యాదవ్ మరియు ఇతర భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంచార్జ్ ఎంపీడీవోగా మల్లికార్జున రావు

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న మల్లికార్జున రావుకు ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు. నేడు బుధ వారం బాధ్యతలు స్వీకరిస్తారు. ఇక్కడ ఎంపీడీవో గా పనిచేస్తున్న వెంగముని రెడ్డి 40 రోజులు పాటు వ్యక్తిగత సెలవులో వెళ్లారు.



# జిల్లా జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**కడప క్రైం - మేజర్‌న్యూస్ :** కడప జిల్లా జడ్జి సి.యామిని జిల్లా ఎస్పీఇ.జి అశోక్ కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కోర్టులోని తన ఛేంబర్ లో ఉన్న నూతన జడ్జి కి పుష్పగుచ్ఛం అందజేసి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయ వ్యవస్థ మరియు పోలీస్ శాఖ కలిసి సమన్వయం తో కృషిచేసి ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండేలా చూసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. కేసుల పరిష్కారం, మహిళల భద్రత, నేరాల నివారణ పై వారు మాట్లాడారు.

# కలసపాడు యస్.ఐ. తిమోతిని కలిసిన ఎమ్మార్పీఎస్, ఎమ్ఈఎఫ్ ప్రతినిధులు



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ తిమోతి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు గుడిమె రామ్మోహన్, ఎమ్ ఈ ఎఫ్ నాయకులు సగిలి సుమన్ ఎమ్మార్పీఎస్ నాయకులు సగిలి రాయప్ప సగిలి ప్రసాద్ కలసి ఎస్సై తిమోతి ని కలసీ అభినందనలు తెలిపారు. కలసపాడు మండలంలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై తిమోతిని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా ఎస్సై తో మాట్లాడుతూ కలసపాడు పరిధిలో జరిగే ట్రాఫిక్ సమస్యలు, బహిరంగంగా మద్యపానం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యకలపాలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# హెూలీ రోసరి కరస్పాండెంట్ సుధాకర్ పై కేసు నమోదు

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ళ పట్టణం లోని హెూలీ రోసరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరెస్పాండెంట్ మరియు ఫాదర్ జి.సుధాకర్ క్లాస్ రూమ్ లోని ఫ్యాన్ రెక్కలు వంచాడనే నెపంతో 8వ తరగతి విద్యార్థి అయిన .హర్షవర్ధన్ ను దోమతెర కర్ర తో వాతలు పడేవిధంగా కొట్టాడని విద్యార్థి తండ్రి రామదాసు పోలీస్ స్టేషన్ కి వచ్చి స్కూల్ కరెస్పాండెంట్ పై పిర్యాదు ఇవ్వగా పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు నమోదు చేసినట్లు తెలిపారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర కార్యదర్శి తుగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలను తన నివాసంలో తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మధుసూదన్ రెడ్డి నివాసంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు అభిమానులు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి మధుసూదన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ అందరి ఆదర అభిమానాలు సంపాదించుకుంటూ ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించే విధంగా ఆశీర్వదించాలని ఈ సందర్భంగా వారు కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం మధుసూదన్ రెడ్డి వారితో ఆప్యాయంగా పలకరిస్తూ వారితో సంతోషంగా గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం ఎక్కువ




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రైతులు సాగు చేసే పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిల్లో చేపట్టితే రైతులకు ఖర్చు తగ్గడంతో పాటు ఆదాయం పెరుగుతుందని ఎంపిడిఓ కుళాయమ్మ, వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో ప్రకృతి వ్యవసాయం, డిఆర్ డిఏ ఆధ్వర్యంలో ఖరీఫ్ ప్రణాళిక 2025 పై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల భూమిని ఆరోగ్యకరంగా కాపాడు కోవచ్చు అన్నారు. పంటలు సాగు చేసే సమయంలో రైతులకు ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రైతులను గుర్తించి కెవిపి చేసి రైతులను గుర్తించాలని కోరారు. ఆర్ ఎస్ కే ఇన్ చార్జ్ లు కలిసి రైతులు భూసార మట్టి పరీక్షలు చేయించుకొనేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వర రావు, ఎపి సిఎన్ ఎఫ్ మాస్టర్ ట్రైనర్ ప్రతాప్, రైతులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం లోపిస్తే ఆరోగ్య సమస్యలు

**ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి**



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** పౌష్టికాహారం లోపం తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రొద్దుటూరు రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారి వివరించారు మంగళవారం కొర్రపాడు సెక్టర్ పరిధిలోని వాసుదేవా పురం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో7వ పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహించారు అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారులతోపాటు గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారుపాలు కోడిగుడ్లు ఇతర ఆహార పదార్థాలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు పౌష్టికాహారం లోపిస్తే ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందో వివరించారు పౌష్టికాహారం లోపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు ఇందులో భాగంగానే 1000 రోజుల తల్లి బిడ్డ సంరక్షణ పైతల్లులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరత్నమ్మ రసీదా అంగన్ వాడి కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరు యువకుడికి సివిల్స్‌లో 151 వ ర్యాంకు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ (సివిల్స్) ఫలితాల్లో జిల్లాలోని చెన్నూరుకు చెందిన యువకుడు సత్తా చాటాడు. చెన్నూరుకు చెందిన నేలటూరు శ్రీకాంత్ రెడ్డికి 151వ ర్యాంకు వచ్చింది.మొదటి,రెండు ప్రయత్నం లో ప్రిలిమినరీ,మెయిన్స్ పాసయ్యారు ఇంటర్వ్యూ వరకు వెళ్లినా సెలెక్ట్ కాలేదు. చివరగా మూడో ప్రయత్నంలో తాజా ఫలితాల్లో సివిల్స్ సాధించారు. తల్లి తండ్రులు నెలటూరు వెంకటసుబ్బారెడ్డి,సావిత్రమ్మ, చెల్లి శ్రీలత రెడ్డి ఉన్నారు. విద్యాబ్యాసం ఒకటి నుంచి 8వ తరగతి వరకు కడప నాగార్జున స్కూల్,9వ తరగతి బాష్యం తిరుపతిలో,పది బాష్యం కర్నూలులో,ఇంటర్ నారాయణ జూనియర్ కాలేజీ, నరసింహా కొండ బ్రాంచ్, నెల్లూరులో,బిటెక్ ఇండోర్ ఐఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు.

## ఎస్సైని కలిసిన హుమెన్ రైట్స్ సభ్యులు




**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు స్టేషన్ లో కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై తిమోతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు పి ప్రసాద్ రావు , స్వర్ణ సుధాకర్, పి క్రిస్టిఫర్ ఈ సందర్భంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైసింగ్ సెక్రటరీ పీవిఐ రాజు, సభ్యులు ఎస్సైతో మాట్లాడుతూ కలసపాడు పరిధిలో జరిగే ట్రాఫిక్ సమస్యలు, బహిరంగంగా మద్యపానం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యకలపాలు ఎవరు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# ఎస్సీ వర్గీకరణ సాధించాం



**కలసపాడు మేజర్‌న్యూస్:** మాదిగలముద్దుబిడ్డ మాదిగల ఆశాజ్యోతి 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిరకాల ఆకాంక్ష అయిన ఏ బి సి డి వర్గీకరణను సుప్రీం కోర్టు నందలి ఏడు మంది జడ్జీల ధర్మాసనం ద్వారా సాధించుకొనుటకు తోడ్పాటు అందించినటువంటి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు శుభాభివందనాలు తెలియజేసుకుంటూ ,అంబేద్కర్ విగ్రహం ముందు కలసపాడు ప్రాంతం మాదిగ ఉద్యోగస్తులు మరియు కార్యకర్తలు అందరూ కలిసి పటాకులు పేల్చి కేక్ కట్ చేసి మోడీ ఫోటోకు చంద్రబాబు ఫోటోకు పవన్ కళ్యాణ్ ఫోటోకు మందకృష్ణ ఫోటోకు పాలాభిషేకం చేసి తమ యొక్క కృతజ్ఞతను చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంమాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు కమలాపురం ప్రసాద్ బద్వేల్ నియోజకవర్గం మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు ఎర్రపల్లి బాబయ్య ప్రధాన కార్యదర్శి గడిగోట బాల్ బాబాయ్ ఆర్థిక కార్యదర్శి సగిలి సుమన్ సీనియర్ నాయకులు బాలజ్యోతి తిరువూరు జయరాములు దాసరపల్లి డేవిడ్ ఆవులూరి గురయ్యా ఓ సూరి విన్సెంట్ సగిలి ఆనందరావు కలసపాడు మండల ఎంఈఎఫ్ అధ్యక్షులు సగిలి ప్రసాద్ ఆర్థిక కార్యదర్శి గుడిమే బాబు మరియు కలసపాడు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు గుడిమే రామ్మోహన్ సీనియర్ నాయకులు ఓసూరి ప్రభాకర్ ఒ రాజు ఒ మార్క్ బద్రి సత్యం ఓ సూరి రాజు పాల్గొనడం జరిగింది

# యుటిఎఫ్ డీఎస్సీ ఉచిత కోచింగ్‌ను వినియోగించుకోండి

### డీఈవో షేక్ షంషుద్దీన్ పిలుపు

**కడప, మేజర్‌న్యూస్ :** యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఎస్సీ ఉచిత కోచింగ్ ను జిల్లాలోని డీఎస్సీ అభ్యర్థులు వినియోగించుకోవాలని కడప జిల్లా డీఈవో షేక్ షంషుద్దీన్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఎస్సీ ఉచిత కోచింగ్ కరపత్రాలను డీఈవో షేక్ షంషుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, విద్యారంగ పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడుతున్న యుటిఎఫ్ బడుగు, బలహీనవర్గాల డీఎస్సీ అభ్యర్థులకు బాసటగా నిలుస్తూ కడపలోని యుటిఎఫ్ భవన్లో ఉచిత కోచింగ్ ను నిర్వహించ తలపెట్టడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ పోస్టులను సాధించాలనే తపన కలిగిన ఆశావాహులు వేలాది రూపాయల ఫీజులను వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు తరలిపోయి కోచింగ్ లను పొందాల్సిన అవసరం లేకుండానే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డీఎస్సీని బోధించడంలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే కోచింగ్ ను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పోరాటాలకే పరిమితం కాకుండా, ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో సైతం యుటిఎఫ్ పాలుపంచుకోవడం , ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడంలో తమ వంతు పాత్రను పోషించడం మంచి పరిణామమన్నారు. యుటిఎఫ్ నిర్వహిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని జిల్లాలోని డీఎస్సీ అభ్యర్థులంతా వినియోగించుకోవాలని ఆయన కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం నానాటికి సంక్షోభంలోకి నెట్టబడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ విద్యను, ఊరి బడిని కాపాడుకునేందుకు యుటిఎఫ్ నిరంతరం శ్రమిస్తున్నదన్నారు. అందులో భాగంగానే పేద, బడుగు, బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన నవతరం ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ కోచింగ్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డీఎస్సీ బోధనలో ఉద్దండులైన షేక్ షంషుద్దీన్, వి.వీరబ్రహ్మం, కోవెల ప్రసాద్ రెడ్డి, సిరివెల జయశంకర్, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, ప్రభాకర్, సత్యానంద రెడ్డి, మహేష్, పుట్టా నరసింహులు తదితరులచే ఈ కోచింగ్ నిర్వహిస్తున్నామన్నారు. సీట్ల పరిమితిని దృష్టిలో ఉంచుకొని ఆసక్తి కలిగిన అభ్యర్థులు కె.నరసింహారావు 9440384701, జి.గోపీనాథ్ 9885125056 ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కోచింగ్ అవగాహన సదస్సును ఏప్రిల్ 24వ తేదీ ఉదయం 9:30 గంటలకు కడపలోని యుటిఎఫ్ భవన్లో నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా పాల్గొంటారని, కోచింగ్ పొందుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులంతా సదస్సుకు హాజరుకావాలని తెలియజేశారు.



## "కడప పురుషుల కేంద్ర కారాగారము, ప్రత్యేక మహిళా కారాగారము విజిట్"

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశానుసారంగా గౌరవ డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-మరియు-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు కడప పురుషుల కేంద్ర కారాగారమును మరియు ప్రత్యేక మహిళా కారాగారము ను విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా హైకోర్టు దోషిగా నిర్ధారించినప్పటికీ, ఖైదీ ఇంకా భారత సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయని విషయం, ఖైదీ లతో మాట్లాడుతూ శిక్ష నుంచి ఉపశమనం పొందేందుకు అర్హత ఉన్న ఖైదీలను గుర్తించడం, ఖైదీలు ఇంకా ఆపిల్ దాఖలు చేయని విషయాలు, ఖైదీలు శిక్షకాలంలో సగం లేక సగానికి పైగా జైల్లో ఉండి బెయిల్ ప్రార్థనను హైకోర్టు తిరస్కరించిన విషయాలు, ఖైదీల ముందస్తు విడుదలను రాష్ట్ర శిక్ష సమీక్ష బోర్డు తిరస్కరించి మరియు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా దాఖలు మొదలు అంశాలను వివరించడం జరిగినది. ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 వివరించారు. ఈ కార్యక్రమంలో పురుషుల మరియు ప్రత్యేక మహిళ కేంద్రకారాగార సూపర్డెంట్లు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది శ్రీమతి ఎమ్ చంద్రకాంతమ్మ, అసిస్టెంట్ లీగలై డిఫెన్స్ కౌన్సిల్ లు ప్రవీణ్ కుమార్, సౌజన్య, అక్బర్ అలీ, రవితేజ, పారా లీగల్ వాలంటీర్లు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## చర్చి ప్రార్థనలో మైదుకూరు మాజీ ఎమ్మెల్యే



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని చిన్నగురువలురు గ్రామంలో సి.ఎస్.ఐ చర్చి 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా చర్చిలో ఏర్పాటు చేసిన ఆరాధన ప్రత్యేక ప్రార్థనల్లో మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆయన సతీమణి ప్రభావతమ్మ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన వృషభ రాజుల బండలాగుడు పోటీలను అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వై.యస్.ఆర్.సిపి నాయకులు కార్యకర్తలు చాపాడు మండల ఎంపీపీ, జెడ్పిటిసి సర్పంచ్ ,ఎంపీటీసీ చిన్న గురువులురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ఉద్దేశ్యం

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్ వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన.. జిల్లాలో రెండవ విడత ఉల్లాస్ కార్యక్రమం నిర్వహణపై.. జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో నిరక్షరాస్యతను సమూలంగా నిర్మూలించాలి అన్న ఉద్దేశ్యంతో ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతో ముందుకు నడిపిస్తోందన్నారు. ఇప్పటికే ఒక విడత ఈ కార్యక్రమం పూర్తికాగా.. 2వ విడత కార్యక్రమాన్ని గత నెల మార్చి నుండి సెప్టెంబర్ మాసం వరకు 6 నెలల.పాటు నిర్వహించడం జరుగు తోందన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా మార్చ డంలో భాగంగా.. వివిధ సామాజిక వర్గాల ప్రజలను ఎంపిక చేసి.. వారికి 6 నెలల పాటు ఆయా గ్రామాలు, వార్డుల లోనే అక్షర జ్ఞానాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. ఇందులో స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమాత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 33, 132 మందికి అక్షరాస్యత లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని, వారు సంతకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఆరు రోజుల పాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, అదిశేషారెడ్డి, జిల్లా వయోజన విద్య డిడి వెంకట సుబ్బా రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, డీఈవో షాంసుద్దీన్, ఐసిడిఎస్, జివిఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.